18వ వసంతంలోకి

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

శుక్రవారం | 17 జనవరి 2025 | పేజీలు 9

## హెల్మెట్ ధారణపై విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** హెల్మెట్ ధారణపై వాహనదారులకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉప రవాణా కమిషనర్, పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు రవాణా శాఖ వారిచే నిర్వహించనున్న 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల నిర్వహణకు సంబంధించి గోడ పత్రికలు, బ్యానర్లు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించి కార్యక్రమ నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులు అధికశాతం బలౌవుతున్నారని, హెల్మెట్ లేకపోవడంతో వారి ప్రాణాలను కాపాడుకోలేకపోయారన్నారు. ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్ ధరించడం ద్వారా అనుకోని సందర్భాలలో ప్రమాదాల జరిగినా వారి ప్రాణాలను కాపాడుకోగలరన్నారు. హెల్మెట్ ధారణపై అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులకు తగుఆదేశాలు



మిగతా 2లో

## చిత్తూరులో...

### కోట్ల రూపాయల్లో ఆదాయం... కష్టజీవుల కడుపు కొడుతున్న వైనం

# లాటరీ మాఫియా




**పోలీసు అధికారుల కళ్ళుగప్పి సొంతంగా ముద్రిస్తున్న ఓ వైసీపీ నాయకుడి అనుచరుడు..!**

**దర్జాగా నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో కొనసాగుతున్న దందా**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:**

మానవుడు ఆశాజీవి ఆశకు అవధులు లేవు కష్ట పడకుండా డబ్బులు సంపాదించాలని ఎన్నో మార్గాలను అన్వేషిస్తాడు వారి ఆశను అదునుగా మార్చుకుని కొంతమంది సంఘవిద్రోహసక్తులు వారిని దోచుకోవడమే ఓ వృత్తిగా మలచుకుని రకరకాలుగా వారిని మోసం చేస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతుంటారనడంలో ఎలాంటి సందేహం లేదు. మోస పోయేవాడు ఉన్నంతవరకు మోసం చేసేవాడు ఎదుగు తూనే ఉంటాడు అన్న నానుడికి నిదర్శనం లాటరీ మాఫియా. రాష్ట్ర ప్రభుత్వం లాటరీ విక్రయాలను నిషేధిస్తూ గత పది సంవత్సరాల క్రితం కఠిన నిర్ణయం తీసుకుంది. అయితే ప్రభుత్వ నిర్ణయాలను ఏమాత్రం ఆచరించకుండా ప్రభుత్వ నిబంధనను ఏ మాత్రం పట్టించుకోకుండా కష్టజీవులను కడుపు కొట్టే విధంగా మోసపూరిత మార్గంలో నేటికీ ప్రభుత్వం నిషేధించిన లాటరీలను విక్రయిస్తూ కోట్ల రూపాయలకు పడగలెత్తుతున్న లాటరీ మాఫియాను అడ్డుకోవడంలో ఉన్నతాధికారులు దాదాపు విఫలమైనారని తెలుస్తోంది. ఎందుకు ప్రధాన నిదర్శనం జిల్లా కేంద్రమైన చిత్తూరు నగర పరిసర ప్రాంతాలలో గత ప్రభుత్వంలో వైసీపీ చెందిన ఓ నాయకుడు విచ్చలవిడిగా ఇబ్బడి మబ్బడిగా ప్రభుత్వం నిషేధించిన లాటరీ విక్రయించి కోట్లకు రూపాయలకు వారసుడయ్యాడు అతని అనుచరులుసైతం కొంతమంది ఏమాత్రం తగ్గేదేలే అంటూ వారు కూడా వారి స్థాయిలో పేద బడుగు బలహీన కష్టజీవుల కడుపు కొట్టి వారి జీవితాలతో చెలగాటమాడి వారి నడిరోడ్డున పడేవిధంగా చేసేశారు. ప్రభుత్వంమారిన తాము ఏమాత్రం తగ్గమని మా మాఫియా జోరును అడ్డుకునే నాథుడు ఎవరు ఉండరని భావించి నేటికీ జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని ప్రధాన ప్రాంతాలలో లాటరీ టికెట్లను విక్రయి స్తున్నారని తెలుస్తోంది. సాధారణంగా లాటరీలను లాటరీ ఏజెన్సీ వారు ముద్రించి గతంలో విక్రయించే వారు అయితే చిత్తూరు నగరంలోని ప్రస్తుత లాటరీ మాఫియా సొంతంగా లాటరీలను తెల్ల కాగితాలపై రకరకాల పేర్లతో ముద్రించి అందులో ఏదో నామ మాత్రంగా ప్రైజ్ మనీ వచ్చే విధంగా నెంబర్లను ఎంపిక చేస్తున్నారు. లక్షల సంఖ్యలో లాటరీలను రోజువారి మాఫియా ఏజెంట్ల ద్వారా విక్రయిస్తున్నారని తెలుస్తోంది. సొంతంగా ముద్రించిన లాటరీ ద్వారా కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంటే ముద్రించిన లాటరీకి సంబంధించి వారు ఇచ్చే బహుమతులు కేవలం వేల రూపాయల మాత్రమే ఉంటుంది. ఇది తెలియని




మిగతా 2లో

## రాష్ట్రానికే తలమానికంగా

# ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం

**5 ప్రాంతాలు ( నేలపట్టు, బి.వి పాలెం, అటకానితిప్ప, శ్రీ సిటీ, సూళ్లూరుపేట)**

**సుమారు 200 రకాల పైగా పక్షులు రానున్నాయి**

**ఈనెల 18, 19, 20 తేదీలు**

**ప్రకృతి ప్రేమికులను ఎంతగానో ఆకట్టుకునే ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 ను ప్రజలు, పర్యావరణ ప్రేమికులు సందర్శించండి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్**




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పక్షుల పండుగ ఫ్లెమింగో ఫెస్టివల్ 2025- ప్రకృతి, సంస్కృతి, జీవవైవిద్యాల మహోత్సవాన్ని ఈనెల 18, 19, 20 తేదీలలో పండుగ వాతావరణంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఘనంగా నిర్వహిస్తామని ప్రకృతి ప్రేమికులను ఎంతగానో ఆకట్టుకునే ఫ్లెమింగో ఫెస్టివల్ 2025ను ప్రజలు, పర్యావరణ ప్రేమికులు సందర్శించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక కల్లెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జెసి శుభం బన్సల్, జిల్లా అటవీ కన్జర్వేటర్ అధికారి సెల్వం, ఆర్డీ టూరిజం రమణ ప్రసాద్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఫ్లెమింగో ఫెస్టివల్-2025 ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామన్నారు. 2020 సంవత్సరం వరకు ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రతి సంవత్సరం నిర్వహించి ఉన్నారని, గత నాలుగు సంవత్సరాలుగా ఈ ఫ్లెమింగో ఫెస్టివల్‌ను నిర్వహించడం జరగలేదని, ప్రస్తుత ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఫ్లెమింగో ఫెస్టివల్ 2025ను ఘనంగా రాష్ట్ర పండుగ రీతిలో నిర్వహించాలని సూచించారన్నారు. మన జిల్లాలో ఫ్లెమింగో ఫెస్టివల్ జనవరి 18, 19, 20 తేదీలలో మూడు రోజులు నేలపట్టు, బి.వి. పాలెం, అటకానితిప్ప, శ్రీసిటీ, సూళ్లూరుపేటలో ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఏర్పాట్లలో ఏలాంటి లోటుపాట్లు

మిగతా 2లో

## అనుమతులు లేకుండానే

# ఎడ్లబండ్ల పోటీలు

**నాయుడుపేటలో తొలిసారిగా ఎడ్ల బండ్ల పోటీలు**

**ఒక వ్యక్తి ప్రాణాల మీదకు తీసుకొచ్చిన నిర్వాహకుల నిర్లక్ష్యం**

**ప్రజల ప్రాణాలతో చెలగాడాలాడిన ఎడ్ల బండి పోటీల నిర్వాహకులు**



వివరాలు 8లో

## హెల్మెట్ ధారణపై విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టండి

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కూడా ఈ విషయంపై అవగాహన పెంచాలన్నారు. ప్రధానంగా యువత అధిక వేగంతో ప్రయాణించి వారి ప్రాణాలకు ముప్పు తెచ్చుకుంటున్నారని, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. దీనితో పాటు కళాశాలలో ప్రిన్సిపల్ ల కూడా విద్యార్థులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించి వాహనం నడిపేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారికి అవగాహన కల్పించాలన్నారు. భద్రతా మాసోత్సవాలలో భాగంగా హెల్మెట్ ధారణ పై మారథాన్, వాకథాన్, వ్యాస రచన, వక్తృత్వ పోటీల నిర్వహణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను, అన్ని శాఖల అధికారులను, స్వచ్ఛంధ సంస్థలను, ప్రజలను భాగస్వామ్యం చేయాలని కార్యక్రమాలను విజయవంతం గా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశం లో అడిషనల్ ఎస్ పి రాజశేఖర్ బాబు, డిటిసి నిరంజన్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ఓ సుధారాణి, డిసిహెచ్ఎస్ డా.ప్రభావతీ పాల్గొన్నారు.

## క్రీడా వికాసకులకు పౌర సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం క్రీడా వికాస కేంద్రాన్ని అన్ని హంగులతో పునర్నించిన క్రీడా వికాసకులకు పౌర సన్మానం చేసినట్లు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు తెలిపారు. శ్రీకాళహస్తిలో ఉన్న క్రీడా వికాస కేంద్రాన్ని ప్రజలు వినియోగించుకునేలా అవసరమైన మరమ్మత్తులకు నిధులు సమకూర్చి, క్రీడాకారులు తమతమ క్రీడాంశాలను సాధన చేయడానికి, సాధారణ ప్రజలు వ్యాయామం చేసుకోవడానికి తగిన పరికరాలు కావాలని పట్టు పట్టి మరీ ఆచరణలోకి తీసుకువచ్చిన ఘనత శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డిదేనని తెలిపారు. గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి తుగ్లక్ నిర్ణయాలకు, దోపిడీకి గురై కుదేలైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా రంగం యొక్క పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశంలో శాప్ ఛైర్మన్ రవి నాయుడు బృందం నూతనోత్సాహంతో పనిచేస్తోందని ఉమేష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మిన్నల్ రవి, నెమళ్ళూరు బుజ్జి, మునిరాజా యాదవ్, పేట బాలాజీ, కోట చంద్రశేఖర్, రామచంద్రయ్య, శివ, కృష్ణమూర్తిలు పాల్గొన్నారు.



## కోర్టు తీర్పును ఎన్‌బికెఆర్ కళాశాల యాజమాన్యం అమలుపరచాలి

**కోట / వాకాడు, మేజర్‌న్యూస్:** కోట మండలం విద్యానగర్‌లోని నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నాన్ టీచింగ్ (బోధినేతర) ఉద్యోగుల యూనియన్‌కు గుంటూరు కోర్టు వారి తోర్పును కళాశాల యాజమాన్యం వెంటనే అమలు పరచాలని ఏ ఐ టీ యు సి తిరుపతి జిల్లా చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. సదరు కళాశాలలో పనిచేయుచున్న నాన్ టీచింగ్ వుద్యోగులకు 2010 సం.ఎ వరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీత భత్యాలు, వార్షిక ఇంక్రిమెంట్లు, డిఏ, హెచ్ఆర్ఏ, ఇతర అలవెన్సులు సక్రమంగా చెల్లించినారు. 2010 సం.ఎ నుంచి జీత భత్యాలలో కోతలు విధిస్తూ, వార్షిక ఇంక్రిమెంట్లు, డిఏ, హెచ్ఆర్ఏ ఇతర అలవెన్సులు, 9.5 పి .ఆ ర్ .సి . పాక్షికంగా చెల్లించినారు. 2015 సం" నుంచి వార్షిక ఇంక్రిమెంట్లు, డి ఏ ., హె చ్. ఆర్ ఏ , 10. స్పెషల్ పిఆర్సీలను పూర్తిగా ఆపివేసినారన్నారు. కాలేజీ మాజమన్యం యొక్క విధానాలకు వ్యతిరేశంగా ఏర్పడిన యారీనియన్ 2017 సంస్థలో గుంటూరు లేబర్ కోర్టు వారిని ఆశ్రయించినారు. 2017 సం.ఎలో అక్టోబర్ నెలలో 10వ పిఆర్సిని కాలేజి యాజమాన్యము వారికి అనుకూలమైన వుద్యోగులకు అమలు పరచింది. యూనియన్ లోని ఉద్యోగులు కోర్టుకు వెళ్ళడం వలన వారికి 10 స్పెషల్ పిఆర్సి . అమలు పరచకుండా లేబర్ కోర్టు– గుంటూరు వారి తోర్పును అనుసరిస్తామని మీడియా ముఖంగా ప్రకటించినారు. 2018 సం:లో జనవరి 5వ తేది న కాలేజి విధులను ముగించుకుని ఇంటికి వెళ్తున్న యూనియన్ వుద్యోగులను కాలేజి క్యాంపస్ లో రౌడీలతో హత్యాప్రయత్నం చేయించిన కాలేజీ యాజమాన్యం,అటు తర్వాత కోర్టులో కేసు నడుస్తోందన్నారు. 2020 సం.లో యూనియన్ వుద్యోగుల డిమాండ్లు –అమలు పరచవలెనని లేబర్ పోర్టు– గుంటూరు వారు ఇచ్చిన తీర్పును యాజమాన్యము అమలు పరచలేదన్నారు.లేబర్ కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా యాజమాన్యం 2021 సం?లో రాష్ట్ర హైకోర్టుకు వెళ్ళగా ఆనాటికి చెల్లించ వలసిన మొత్తములో 4 కోట్లు చెల్లిస్తామని ఒప్పుకుని మాట యాజమాన్యం మాట తప్పిందన్నారు. యాజమాన్య నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకిస్తూ యూనియన్ వుద్యోగులు నిరాహార దీక్ష చేయుటకు కానే అధినాయకులు నిర్ణయంతోశ్మవడం యూనియన్ వుద్యోగుల నిరాహార దీక్ష విషయమై కాలేజి యాజమాన్యానికి, సంబంధిత అధికారులకు ముందస్తు నోటీసు జారీ చేయడం జరిగింది. యూనియన్ ఉద్యోగుల నిరాహారదీక్ష విషయకై సర్వసభ్య సమావేశంలో కర పత్రాలను ఆవిష్కరించిన నాయకులు సదరు దీక్షను రాజకీయాలకు అతీతంగా అందరూ మేధావులు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు ఇతర పోరాట సంఘాల మద్దతు కోరుతున్నారు.ఈ సమావేశానికి గూడూరు పట్టణ సిపిఐ కార్యదర్శి షేక్ కాలీషా సభాక్యక్షత వహించినారు.తిరుపతి జిల్లా ఏఐటియుసి అధ్యక్షులు చంద్రశేఖర రెడ్డి, తిరుపతి జిల్లా ప్రధాన కార్య దర్శి కామ్రేడ్ రాధాకృష్ణ , గూడూరు నాయకులు సి ప్రభాకర్, మరియు ఎన్.బి.కె.ఆర్ కళాశాల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రాయపు ఆదెయ్య యూనియన్ వుద్యోగుల సమస్యల గురించి తమ ప్రసంగాలలో యాజమాన్య నిర్లక్ష్య వైఖరిని తూర్పార బట్టారు.




## చిత్తూరులో.. లాటరీ మాఫియా

(మొదటిపేజీ తరువాయి)

కష్టజీవులు తమ ఆశను వదులుకోకుండా వారి మాయలో పడి నేటికీ లాటరీలను కొంటూ తమ జీవితాలను అప్పుల పాలు చేసుకోవడమే కాకుండా భార్య పిల్లలను నడిరోడ్డుకి వచ్చే విధంగా చేసేసుకుంటున్నారు. గతంలో కొంతమంది అయితే ఈ లాటరీ వేస్తున్న బారినపడి ప్రాణాలు తీసుకున్న సంఘటనలు కూడా చాలా చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం లాటరీ, మట్కా జూదం, గంజా విక్రయాలపై ఉక్కుమపాదం మోపి కఠిన చర్యలు తీసుకుంటున్న లాటరీ మాఫియా మాత్రం ఎలాంటి వాటికి భయపడకుండా నేటికీ రోజు వారి కోట్ల రూపాయలు అర్జిస్తున్నది. చిత్తూరు నగరంలో విచ్చల విడిగా లాటరీ విక్రయాలు ఊపు అందుకుంటున్నాయని తెలియ వచ్చిన అధికారులు మాత్రం వాటి గురించి పట్టించుకోకపోవడం పలు విమర్శలకు దారితీస్తోంది. అయితే గత ప్రభుత్వంలో నగరంలో లాటరీని విక్రయించిన వారే ఇప్పుడు కూడా విక్రయిస్తున్నారని అధికార ప్రభుత్వ ఉన్నత నాయకులకు తెలిసిన వాటి గురించి ఎలాంటి చర్యలకు ఉపక్రమించక పోవడం కూడా విమర్శలకు తావిస్తోంది. ఎన్నికల సమయంలో చిత్తూరు నగరంలో సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీచేసిన వారి కళ్ళుగప్పి కూడా వారికి తెలియకుండా కూటమి పార్టీల కు చెందిన కొంతమంది నాయకుల అండదండలతో చిత్తూరు నగర పరిసర ప్రాంతాల్లో లాటరీ మాఫియా లాటరీలను విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ లాటరీ మాఫియాపై ప్రజా ప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో ఈ మాఫియా బారిన పడి ప్రజలు తమ జీవితాలను నాశనం చేసుకోక తప్పదని కూడా తెలుస్తోంది. నగరంలో ఈనాటి మాఫియా ద్వారా విక్రయాలు స్థానిక పాత బస్టాండు, మార్కెట్ చౌక్, కొండారెడ్డిపల్లి, నూతన బస్టాండు, జండామాను వీధి, సంతపేట, ప్రశాంత్ నగర్, గిరింపేట, దర్గా చౌక్, రైల్వే స్టేషన్ ప్రాంతాలలో విక్రయిస్తున్నట్లు సమాచారం. వీటిపై మరిన్ని కథనాలు పాఠకుల దృష్టికి తీసుకురానున్న నేటి దినపత్రిక సూర్య.




### లాటరీ విక్రయం, మట్కా, జూదం నిర్వహిస్తే చర్యలు తప్పవు : డీఎస్పీ సాయినాథ్

చిత్తూరు డివిజన్ పరిధిలో ఎవరు కూడా సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదని అలా పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని చిత్తూర్ డిఎస్పి సాయినాథ్ పేర్కొన్నారు. చిత్తూరు నగరంలో విచ్చలవిడిగా లాటరీ విక్రయాలు జరుగుతుందన్న వివరణకు డిఎస్పి సాయినాథ్ మాట్లాడుతూ చిత్తూరు నగరంలో విచ్చలవిడిగా లాటరీ మాఫియా ద్వారా లాటరీ విక్రయిస్తున్నట్లు తన దృష్టికి రాలేదని ఒకవేళ అలాంటి విక్రయాలు జరుగుతున్నట్లు తన దృష్టికి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇందులో ఎవరికీ మినహాయింపు ఉండదని హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్రంలో లాటరీ విక్రయాలు లతోపాటు మట్కా జూదం, గ్యాంబ్లింగ్ తదితర వాటిని ప్రభుత్వం నిషేధించిందని నిషేధిత కార్యక్రమా లకు ఎవరైనా పాల్పడుతున్నట్టు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు అవినీతి అక్రమాలపై ఉక్కు పాదం మోపి జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ విధానాన్ని అమలు పరుస్తున్నారని తెలిపారు ఆయన ఆధ్వర్యంలో పోలీసు శాఖ నగరంలో జరుగుతున్నట్లు వస్తున్న ఫిర్యాదులపై అసాంఘిక కార్యక్రమాలపై డేగ కళ్ళతో నిరంతరం గస్తీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

## రాష్ట్రానికే తలమానికంగా ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

ఉండరాదని అధికారులకు ఆదేశించి పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. నేలపట్టు పక్షుల అభయారణ్యం నందు ఉన్న విలక్షణ, పర్యావరణ వైవిధ్యం కారణంగా గ్రేపెలికాన్ పక్షులు, కార్మోనెట్ బిల్ పక్షులు(నీటి కాకులు), స్పూన్ బిల్ స్టాక్ పక్షులు, ఓపెన్ బిల్ స్టాక్ పక్షులు తదితర అరుదైన పక్షులు నేలపట్టు అభయారణ్యానికి ఆలవాలమని తెలిపారు. వలస పక్షులు సౌత్ ఈస్ట్ ఆసియా సుదూర విదేశీ ప్రాంతాల నుండి వచ్చి వాటి సంతతిని పెంపొందించుకొని తిరిగి స్వంత ప్రాంతాలకి వెళ్తాయని, అలాగే ఫ్లెమింగో పక్షులు ఆహారం కొరకు వలస వచ్చి స్వంత ప్రాంతాలకి తిరిగి వెళ్ళిపోతాయని అన్నారు. ఈ విలక్షణ పక్షులను సందర్శించడానికి, విజ్ఞానాన్ని పెంపొందించుకొనడానికి వీలుగా నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం నందు విలక్షణ పెలికాన్ పక్షుల వీక్షణ, అటకానితిప్ప పులికాట్ పక్షుల రక్షిత కేంద్రం వీక్షణ పాయింట్ల నందు ఫ్లెమింగో పక్షుల వీక్షణ ఏర్పాటు తగినన్ని బైనాక్యులర్లు ఏర్పాటు చేశామని, బీవీపాలెం నందు 35 బోట్లు ఏర్పాటుతో లైఫ్ జాకెట్ లైఫ్‌బాయ్‌ల ఏర్పాటుతో బోటింగ్ ఏర్పాటు చేశామని, కంట్రోల్ రూమ్‌లు ఎర్పాటు చేశామని, స్థానికంగా ఉన్న 50 మందిని గైడులుగా నియమిస్తున్నామని తెలిపారు. పర్యావరణ వైవిధ్య అంశాలపై ఎకో ఫ్రెండ్లీ బయో డైవర్సిటి అంశాలపై పలువురు నిష్ణాతులతో మేథో మథన సదస్సులు 3 రోజులు నిర్వహించి తద్వారా ఒక మంచి ప్రణాలిక తయారీకి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే సూళ్లూరుపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పలు స్టాల్ లు ఏర్పాటుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫ్లెమింగో ఫెస్టివల్ 2025ను ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సుమారు 200 రకాల పైగా పక్షులు వస్తాయని, అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని అన్నారు. అటవీ శాఖ, పర్యాటక శాఖ, శ్రీసిటీ తదితర ఇన్స్టిట్యూషన్ లు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ఈ కార్యక్రమ నిర్వహణకి చర్యలు చేపడుతున్నామన్నారు. సీనియర్ అధికారులకు ఈ ఐదు ప్రాంతాలకు ఇంఛార్జి బాధ్యతలు అప్పగించామని తెలిపారు. నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రానికి ఇన్చార్జి అధికారిగా గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఆటకానితిప్ప పక్షుల రక్షిత కేంద్రానికి పిడి వెలుగు శోభన్ బాబు, బీవీ పాలెం బోటింగ్ ప్రాంతానికి ఇన్చార్జిగా డిడి మత్స్య శాఖ నాగరాజు, సూళ్లూరుపేట జూనియర్ కళాశాల ప్రాంగణం నందు ఏర్పాటు చేసిన వెన్యూ ఇన్చార్జిగా పిడి డ్వామా శ్రీనివాస ప్రసాద్, శ్రీసిటీ వెన్యూ నందు స్టేట్ సిల్వికల్చరిస్ట్ నరేంద్రన్ లకు విధులు కేటాయించడం జరిగిందని, మొత్తం కార్యక్రమానికి జెసి శుభంబన్సల్ నోడల్ అధికారిగా ఉంటారని, జిల్లా ఎస్పీ, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ కన్వీనర్ లుగా ఉంటారని ఈ కార్యక్రమం జిల్లా టూరిజం కౌన్సిల్ చైర్మన్ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. పెద్ద ఎత్తున పర్యాటకులు ఇతర రాష్ట్రాల నుండి కూడా వస్తారని అంచనా వేసి తదనుగుణంగా ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. సదరు ఫ్లెమింగో ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాల్లో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వనున్నామని, స్థానిక ఆహార అలవాట్ల మేరకు ఫుడ్ కోర్టు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతాలు ఎకో సెన్సిటివ్ జోన్ లో ఉన్నాయని, సదరు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం మన బాధ్యత అని, ఈ ఫ్లెమింగో ఫెస్టివల్‌కు వచ్చేవారు ప్లాస్టిక్ వాడకం లేకుండా పర్యావరణ హితమైన వాటిని వాడాలని, ఇక్కడికి వచ్చు పక్షులకు హాని జరగకుండా ఉండటానికి మనవంతు బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు. వ్యర్థాలను వేయుటకు సదరు ప్రాంతాల్లో చెత్త బుట్టలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. శ్రీసిటీ నందు, కల్నరీ ఇన్స్టిట్యూట్, మహిళా యూనివర్సిటీ తదితరాల నుండి ప్రముఖ విద్యావేత్తలతో పక్షులకు సంబందించిన పక్షి శాస్త్రవేత్తలను, పారిశ్రామిక వేత్తలను భాగస్వామ్యం చేసి సిఎస్ ఆర్ కంక్లేవ్ ఏర్పాటు చేసి ఈ జీవ వైవిధ్య ఎకో సెన్సిటివ్ ప్రాంతాన్ని పర్యావరణాన్ని పరిరక్షిస్తూ వెట్ ల్యాండ్ సింపోజియం, టూరిజం కాంక్లేవ్, ఇండస్ట్రియల్ కాన్క్లేవ్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. షార్ వారికి ఒక స్టాల్ సూళ్లూరుపేట జూనియర్ కాలేజీ నందు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పలువురు నిష్ణాతులు సూచనలు సలహాలు తీసుకున్నామని తెలిపారు. ప్రజలందరు వారి కుటుంబ సభ్యులతో వచ్చి ఈ ప్రాంతాలను సందర్శించి, కార్యక్రమాలను వీక్షించాలని సూచించారు. అనంతం జిల్లా అటవీ శాఖ కన్సర్వేటర్ అధికారి సెల్వం మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని అర్థవంతంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని, ఫ్లెమింగో ఫెస్టివల్ 2025ను అటవీ శాఖ, పర్యాటక శాఖల సమన్వయంతో ఘనంగా నిర్వహించి రాబోవు తరం వారికి మార్గదర్శంగా ఉండేలా చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 వెబ్సైట్‌ను ప్రారంభించారు. ఈ సంవత్సరం ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 ట్యాగ్ లైన్ సెలబ్రేషన్ ఆఫ్ నేచర్ కల్చర్ అండ్ బయోడైవర్సిటీ అని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



## జడ్పీ సీఈఓ పంపింగ్ సోర్స్ పరిశీలన

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలం, చిట్టమూరు మండలం కోగిలి, 22 హాబిటేషన్స్‌కి రక్షిత మంచినీరు అందించే వాకాడు స్వర్ణ ముఖి నది ఒడ్డున వున్న పంపింగ్ సోర్సును నెల్లూరు జిల్లా పరిషత్ సీఈఓ ఎం.విద్యారమ గురువారం పరిశీలించారు. వారి వెంట రూరల్ వాటర్‌స్కీమ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నందకుమార్, చిట్టమూరు మండల రూరల్ వాటర్ స్కీమ్ మహేష్, చిట్టమూరు ఎంపిడిఓ, మనోహర్ గౌడ్, వాకాడు ఎంపిడిఓ పీఎం.అన్నపూర్ణ రావు తదితరులున్నారు.



## దేశం నాయకులకు ఎమ్మెల్యేల నివాళులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలంలో ఇటీవల మృతి చెందిన ఇద్దరు తెలుగుదేశం నాయకులకు ఎమ్మెల్యేలు డాక్టర్ పాశిం సునీల్‌కుమార్, సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డిలు నివాళులు అర్పించారు. రామారెడ్డిపాళెం గ్రామంలో గురువారం ఉదయం నిర్వహించిన సంతాప సభలో ఎమ్మెల్యేలు నాయకుల అకాల మరణంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్టీకి వారు అందించిన సేవలను కొనియాడారు. బల్లవోలు గ్రామంలో రెండు రోజుల క్రితం మృతి చెందిన దువ్వూరు కృష్ణారెడ్డికి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్బంధగా బల్లవోలు గ్రామంలో పేదలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం నాయకులు ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి, దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, వెంకటేశ్వర్లునాయుడు, లాయర్ బాబురెడ్డి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి : మంత్రి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర రవాణా శాఖ, స్పోర్ట్స్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. నాయుడుపేటలోని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నివాసానికి రాష్ట్రరవాణా, స్పోర్ట్స్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి విచ్చేశారు. ఎమ్మెల్యే విజయశ్రీతో పాటు, మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనంబేటి విజయ భాస్కర్ రెడ్డి, టీడీపీ నాయకులు నెలవల రాజేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీలు మంత్రి రాంప్రసాద్రెడ్డిని స్వాగతం పలికి శాలు వాలతో సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే విజయ శ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీమంత్రి పరస వెంకటరత్నయ్యతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 8 నెలలోనే సంక్షేమం అభివృద్ధిలో ముందుకు తీసుకెళుతుందన్నారు. మరో రెండు నెలల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేయనున్నారన్నారు. 64లక్షల మందికి మహిళలకు మూడు సిలిండర్లు, అర్హులందరికి పెన్షన్లు అందించడం జరుగుతుందన్నారు. వెనక్కి వెళ్లిన పరిశ్రమలన్నీ తిరిగి మళ్లీ రాష్ట్రానికి వస్తున్నాయని, కొత్త పరిశ్రమలు రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు క్యూ కడుతున్నారు. శ్రీ సిటీని అభివృద్ధి చేసి ఉద్యోగ అవకాశాలు మెండుగా కల్పిస్తామన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గానికి రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ సంబంధించి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.



## మంత్రిని కలిసిన పలువురు నేతలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మందిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. సూళ్లూరు పేట ఎమ్మెల్యే డా.నెలవల విజయ్‌శ్రీ, సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆహ్వానం మేరకు నాయుడుపేట కు విచ్చేసిన రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి ని శాలువాతో సత్కరించి హృదయ పూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం మండలంలోని పలు సమస్యలను వారికీ వివరించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణముఖి నది ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ కార్యకర్త పునీత్‌కు మాజీ ఎమ్మెల్యే శ్రద్ధాంజలి

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని ముసిలిపెడు గ్రామ వైఎస్ఆర్సీపీ కార్యకర్త పునీత్ శివైక్యం చెందారు. వారి పార్థివ దేహానికి శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో మండల ఇన్చార్జి గున్నేరి కిషోర్ రెడ్డి,కో ఆప్షన్ మెంబర్ బత్తి శెట్టి, పీ. ఎ.సి చైర్మన్ నాగార్జున రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శేఖర్, వెంకటేష్‌యాదవ్, కుషల్‌యాదవ్, మహేష్ పాల్గొన్నారు.



## గూడూరు నియోజకవర్గంను పూర్వనెల్లూరు జిల్లాలో విలీనం చెయ్యాలి

### బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కె.కోటేశ్వరరావు

**కోట, వాకాడు, మేజర్‌న్యూస్:** పూర్వ నెల్లూరు జిల్లా పరిధిలో ఉన్న గూడూరు అసెంబ్లీ నియోజకవర్గంను తిరిగి నెల్లూరు జిల్లాలో విలీనం చేయాలని బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కే.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు లేఖ కూడా పంపడం జరిగిందని కోటేశ్వరరావు తెలిపారు. కోటేశ్వరరావు మీడియాతో మాట్లాడు తూ తిరుపతి జిల్లా పరిధిలో ఉన్న గూడూరు అసెంబ్లీ నియోజకవర్గంను జిల్లాల పునర్ వ్యవస్థీకరణకు ముందు నెల్లూరు జిల్లాలో కలిసి ఉందని, గత ప్రభుత్వం ప్రజల సౌలభ్యాన్ని, అవసరాలను గుర్తుంచకుండా పార్లమెంటు ప్రాంతాలవారీగా జిల్లాలను ఏర్పాటు చేయడం వలన గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం తిరుపతి జిల్లాలో విలీనం అయిందన్నారు. దీనివలన గూడూరు నియోజకవర్గ ప్రజలు పరి పాలన సౌలభ్యానికి, అభివృద్ధికి దూరమయ్యారన్నారు. గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల ప్రజలకు జిల్లా కేంద్రమైన తిరుపతికి వెళ్లి రావడం దుర్లభంగా మారిందన్నారు దానికి తోడు వ్యయ ప్రయాసలకు గురికావడం వలన ప్రతి ఒక్కరిపై అధిక ఆర్థిక భారం పడుతుందని కోటేశ్వరరావు పేర్కొన్నారు. దీంతో జిల్లా అధికారులను కలవడం గగనంగా మారింద న్నారు.గతంలో నెల్లూరు జిల్లా కేంద్రానికి వెళ్లి రావడానికి సులువుగా ఉండేది. అంతే కాకుండా ఉన్నత విద్య, వైద్య, వ్యాపార, వసతి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి గ్రామం నుంచి జిల్లా కేంద్రమైన నెల్లూరుకు నేరుగా రహదారి, బస్సు సౌకర్యాలు ఏర్పడి ఉండడంతో ప్రజలకు అన్ని విధాల సౌకర్యంగా ఉండేదని కోటేశ్వర రావు అన్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల ప్రచార సమయంలో మీరు, ప్రస్తుతం రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ బాబు గూడూరు నియోజకవర్గ ప్రజలకు చేసిన వాగ్దానాన్ని మరొకసారి తమరికి గుర్తు చేస్తున్నానన్నారు. గూడూరు నియోజక వర్గంను యుద్ధ ప్రాతిపదికపై నెల్లూరు జిల్లాలో విలీనం చేయమని మనవి చేస్తున్నానని కోటేశ్వరరావు పేర్కొన్నారు. గూడూరు నియోజక వర్గ ప్రజల మనోభావాలను గుర్తించి సత్వరమే కార్యాచరణ చేపట్ట వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.





## క్రీడాకారిణికి ఎమ్మెల్యే సన్మానం

**గూడూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీల్లో విజ యం సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారిణి మానసను ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ సన్మానించారు. గురువారం ఎమ్మెల్యే నివాసంలో కలసిన మానస ఈనెల11, 12 తేదీలలో పలాసలో జరిగిన రాష్ట్ర స్థాయి జూనియర్ టెన్నికాయిట్ పోటీలలో ద్వితీయ స్థానం సాధించిన క్రీడాకారిణి నారిపాక మానసను సన్మా నించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తన నియోజకవర్గం పరిధిలోని తిమ్మసముద్రం గ్రామానికి చెందిన క్రీడాకారిణి రాష్ట్ర స్థాయి పోటీల లో ద్వితీయ స్థానం సాధించి జనవరి 31నుంచి చెన్నై నగరంలో జరుగు జాతీయస్థాయి పోటీలకు ఎంపికవడం అభినందనీయమ న్నారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తున్ననెల్లూరు జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ సెక్రెటరీ రమ్య మరియు అస్సోషియేషన్ కార్యవర్గ సభ్యుల కృషి హర్షణీయ మని, భవిష్యత్తులో మరికొంత మంది క్రీడాకారులను తయారు చేసి గూడూరుకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్, ఉపాధ్యక్షులు పైడి కోటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ పి భాస్కర్, కరిముల్లాఖాన్, రమేష్, పుల్లమరాజులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగ్గుల పోటీలు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రాచపాలెం గ్రామంలో ముగ్గుల పోటీలు తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్.ఖలీల్ బాషా, మండల టిడిపి ఉపాధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అర్జున్ రాజు, బిజెపి జిల్లా కార్యదర్శి రవీందర్ రాజు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓజిలి తహసీల్దార్ పద్మావతి, ఓజిలి ఎస్సై కె.స్వప్న, ఎంపీడీఓ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ పోటీలలో సుమారు వందమంది మహిళలు పాల్గొన్నారు.

ఈ ముగ్గుల ఎంపికల కోసం న్యాయ నిర్ణేతులుగా తులుగా ఓజిలి తహసీల్దార్ పద్మావతి, ఓజిలి ఎస్సై కె.స్వప్న ఎంపీడీఓ విజయలక్ష్మి ముగ్గులు పరిశీలించి టాప్ త్రీ ముగ్గులను ఎంపిక చేశారు. మొదటి ప్రైస్ 5000 విలువచేసే మిక్సీ 3000 విలువచేసే ఎలక్ట్రానిక్ కుక్కర్ మూడవ ప్రైజ్ రెండు వెలవిలువ చేసే హాట్ బాక్సులు వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ సెక్రెటరీ సంధ్య ఏపీఓ ఉషారాణి ఫీల్డ్ అసిస్టెంట్ లలిత ఆర్ఐ విజయ్‌కుమార్ విఆర్ఓ వెంకటేశ్వర్లు గురవరాజు నారాయణరాజు ఫ్యాక్టరీ చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు ఘన సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించడం అభినంద నీయమని తొట్టంబేడు మండలం సాంబయ్య పాళెంకు చెందిన మహిళా నేత మునిరాజారెడ్డి (చిట్టెమ్మ) తెలిపారు. శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని గురు వారం ఊరందూరులో ఆమె మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు చిరు జ్ఞాపిక అందచేయడంతో పాటు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ చేశారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా బొజ్జల కుటుంబానికి ఉండాలని మునిరాజారెడ్డి కోరుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తోందన్నారు. ముఖ్యంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక ముక్కంటి ఆలయంలో దళారీ వ్యవస్థను అరికట్టి... హుండీ ఆదాయం పెంచారన్నారు. సామాన్య భక్తులకు మెరుగైన సేవలు అందిస్తున్నారని చిట్టెమ్మ కొనియాడారు. ఆలయ పరిసరాల్లో ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ సమస్య చాలా వరకు తీర్చారన్నారు. ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ సమస్య శాశ్వతంగా పరిష్కరించడానికి భక్తకన్నప్ప సేతు నుంచి టూరిస్టు బస్టాండు వరకు 40 అడుగుల రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. తొట్టంబేడు మండలం పెద్దకన్నలిలో అగస్త్యేశ్వరస్వామి ఆలయానికి మరమ్మతులు చేసి పూర్వ వైభవం తీసుకు రావడానికి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కృషి చేస్తున్నారని మునిరాజారెడ్డి తెలిపారు. అనంతరం ఆమె దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సమాధి వద్దకు వచ్చి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# క్రీడాకారులు ప్రయోజనాలే ప్రభుత్వానికి ముఖ్యం : ఎమ్మెల్యే బొజ్జల

**- ఇచ్చిన మాట ప్రకారం శ్రీకాళహస్తిలోని కేవీకేను అభివృద్ధి చేశాం**
**- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** క్రీడలకు. క్రీడాకారులకు రాష్ట ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. శ్రీకాళహస్తిలో గత కొన్నేళ్లుగా నిర్వహణకు దూరంగా ఉన్న క్రీడావికాస కేంద్రాన్ని వీరిరువురూ కలిసి గురువారం పునఃప్రారంభించారు. తొలుత క్రీడావికాస కేంద్రంలో ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్, యోగా హాల్, మల్టీపర్పస్ జిమ్, క్రీడాపరికరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సభలో శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ గత అక్టోబర్ నెలలో శ్రీకాళహస్తిలో క్రీడావికాస కేంద్రాన్ని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కలిసి సందర్శించామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయిన కేవీకేను క్రీడాకారులు వినియోగించుకోలేక పోయారన్నారు. మేము పరిశీలించిన తక్షణమే కేవీకేను వినియోగంలోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. స్పోర్ట్స్ అథారిటీ, స్థానిక ఎమ్మెల్యే సమన్వయంతో ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయించి క్రీడావికాసకేంద్రంలో మెరుగైన క్రీడావసతులను ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గంలో క్రీడాకారులు, విద్యార్థులందరికీ ఉపయోగకరంగా క్రీడావికాసకేంద్రాన్ని అభివృద్ధి చేశామన్నారు. క్రీడాకారులు భవిష్యత్తు పట్ల శాప్ చిత్తశుద్ధితో ఉందని, వారికి మెరుగైన క్రీడావసతులను కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. క్రీడాంధ్రప్రదేశే లక్ష్యంగా దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ స్పోర్ట్స్ పాలసీని అమలు చేస్తున్నామని, ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాను 2శాతం నుంచి 3 శాతానికి పెంచామన్నారు. క్రీడాకారులు ప్రోత్సాహకాలను భారీగా పెంచిన ఘనత సీఎం నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. అంతర్జాతీయస్థాయి క్రీడాకారులను తయారుచేయాలనే ఉద్దేశంతో ఏపీలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ క్రీడాసదుపాయాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. 2027లో ఏపీలో నేషనల్స్ నిర్వహించేదిశగా సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారని వివరించారు. ముఖ్యంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో రాణించాలనే సంకల్పంతో ప్రతీ పాఠశాలలోనూ స్కూల్స్ గ్రౌండ్స్ ఏర్పాటు చేయాలని జీవో తీసుకొచ్చిన ఏకైక విద్యాశాఖమంత్రి నారా లోకేష్ అని కొనియాడారు. క్రీడాకారులకు నాణ్యమైన క్రీడాపరికరాలు, క్రీడాదుస్తులను పంపిణీ చేసే విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. దానికిఅనుగుణంగా ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడావసతులను సద్వినియోగం చేసుకుని క్రీడాకారులు కూడా అత్యుత్తమంగా రాణించాలని శాప్ ఛైర్మన్ రవినాయుడు ఆకాంక్షించారు.



**క్రీడలు అభివృద్ధికి చర్యలు :** ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి క్రీడల అభివృద్ధికి రాష్ట ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, శాప్ నేతృత్వంలో ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి వెల్లడించారు. టీడీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన క్రీడావికాస కేంద్రాలను గత వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 80శాతం నుంచి 90శాతం వరకూ పూర్తయిన కేవీకేలను పట్టించుకోకుండా వదిలేశారన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం క్రీడావికాసకేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. దానిలో భాగంగా శాప్ ఛైర్మన్ రవినాయుడు అనేక జిల్లాల్లో పర్యటించి కేవీకేల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం క్రీడలపట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. శాప్ ఆధ్వర్యంలో ఏపీలో క్రీడారంగానికి పూర్వవైభవం చేకూరుతుందని, క్రీడాకారుల భవిష్యత్తుకు రాష్ట్రప్రభుత్వం భరోసాను కల్పిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి అంతర్జాతీయస్థాయిలో మన క్రీడాకారులు పాల్గొనాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాలు, విద్యాశాఖామంత్రి లోకేష్ సూచనల మేరకు తిరుపతి జిల్లాను క్రీడాహబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం సంతోషకరమని, క్రీడాభివృద్ధికి ఎమ్మెల్యేగా నావంతు పూర్తిసహాయసహకారాలు స్పోర్ట్స్ అథారిటీకి అందిస్తానన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అతి తక్కువ సమయంలోనే శ్రీకాళహస్తి నియోజకవర్గంలో క్రీడాకారులకు క్రీడావికాసకేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. క్రీడాకారులు కూడా ఈ కేవీకేలను సద్వినియోగం చేసుకుని క్రీడల్లో అత్యుత్తమంగా రాణించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముందు శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, స్థానిక ముఖ్యనాయకులతో కలిసి బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకోర్టులను ప్రారంభించారు.

# పంటలు, ఇల్లును ధ్వంసం చేసిన ఒంటరి ఏనుగు

**పలమనేరు, మేజర్ న్యూస్:** మండలంలోని ముసలమడుగు వద్ద ఉన్న ఇందిరానగర్ గ్రామ సమీపంలోని గుడియాత్తం రోడ్డు పక్కన గల వ్యవసాయ భూముల్లో నివాసముంటున్న చంద్రయ్య అనే రైతుకు చెందిన తన పొలంలో ఇల్లు నిర్మించుకుని వ్యవసాయం సాగిస్తున్న నేపథ్యంలో గురువారం తెల్లవారుజామున ఒంటరి ఏనుగు ఇందిరానగర్ గ్రామం మీదుగా వచ్చి పక్కనున్న కొందరు రైతుల పంటలను ధ్వంసం చేసి తర్వాత చంద్రయ్య అనే రైతు వ్యవసాయ పొలంలోని అరటి తదితర పంటలను ధ్వంసం చేసి అక్కడే వారి నివాసంలో కుటుంబ సభ్యులు ముగ్గురు ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఒంటరి ఏనుగు ఇంటిపై దాడి చేయడంతో ఆ శబ్దానికి అందరూ మేల్కొని భయాందోళన చెంది ఇంటినుంచి బయటకు వెళ్ళిపోయారు. వీరికి ప్రాణాపాయం తప్పింది అనంతరం ఒంటరి ఏనుగు ఆ ఇంటిపై దాడి చేసి ఇంటి గోడను తోసి ఇంటిపై ఉన్న సిమెంటు సీట్లను ధ్వంసం చేసి ఇంటిలోని 20 ముటల వరి ధాన్యాన్ని తినినంత తిని మిగిలిన ధాన్యాన్ని పారాబోసింది ఆ శబ్దానికి చుట్టుపక్కల వారంతా మేల్కొని అటవి శాఖ అధికారులకు ట్రాకర్స్ లకు తెలిపారు. ఆ క్షణంలో పక్కనే ఉన్న ట్రాకర్స్ అక్కడకు వచ్చి ఏనుగును మళ్ళించడానికి బలమైన శబ్దాలతో బాణాలు పేల్చుతున్నా కానీ ఏమాత్రం లెక్కచేయకుండా ఇంటిలోని ధాన్యాన్ని తింటున్నది అక్కడున్న వారంతా కేకలు వేయడంతో గంటలపాటు అక్కడే వారందరినీ భయాందోళనకు గురిచేసింది. ఉదయం ఆ ఏనుగును అతికష్టం మీద పక్కనున్న అడవిలోకి మళ్ళించారు. అప్పటికే అటవి శాఖ అధికారులు వచ్చి పంటలతో పాటు ధ్వంసమైన ఇంటిని పరిశీలించి వారికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం ఇస్తామని చెప్పి వెళ్ళారు. ఈ ఒంటరి ఏనుగు వలన చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కువగా సంచరిస్తూ పంటపొలాలపై దాడి చేయడమే కాకుండా గ్రామాలపై చోరబడి పశువుల షెడ్డును పట్టుపురుగుల షెడ్లను మూగజీవాలను సైతం లెక్క చేయక నష్ట పరుస్తున్నది. ఈ ప్రాంత రైతులను ముప్పుతిప్పలు పెట్టిడమే కాకుండా పంటలతో పాటు ప్రాణనష్టాలు కూడా ఎక్కువగా జరుగుతున్నాయి. పంటలను కాపాడుకునేందుకు ప్రతినిత్యం రాత్రుళ్ళు నిద్రలేని రాత్రులు గడుపుతూ పొలాల వద్ద పడిగాపులు కాస్తూ ఉన్నా ఏదో ఒకవైపున వచ్చి పంటలను నష్టపరుస్తూనే ఉంది. కావున ఈ ఏనుగును పట్టి తీసుకెళ్ళడని రైతులు లబోదిబోమంటున్నారు. వీటిపై అటవి శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఇప్పటి వరకు పెండింగులో ఉన్న ప్రాంతాలలో హ్యాంగింగ్ సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు వెంటనే చేపట్టాలని ఈ ప్రాంత రైతులు ప్రజలు కోరుతున్నారు.





## క్రికెట్ టోర్నీ విజేతలకు
# ఎమ్మెల్యే పులివర్తి నాని బహుమతులు ప్రదానం

**పాకాల, మేజర్‌న్యూస్:** మండలంలోని మద్దినాయనపల్లి పంచాయతీ మద్దినాయనపల్లి గ్రామంలో సంక్రాంతి ఉత్సవాలలో నిర్వహించిన కూటమి క్రికెట్ ఫైనల్స్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గురువారం హాజరైనారు. మద్దినాయనపల్లికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మద్దినాయనపల్లి గ్రామంలో సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన కూటమి క్రికెట్ ఫైనల్స్ ను ఎమ్మెల్యే పులివర్తి నాని వీక్షించారు. కూటమి క్రికెట్ ఫైనల్స్ విజేతలకు విన్నర్లకు 9,999 రూపాయలు, రన్నర్లకు 7,777కు నగదును ఎమ్మెల్యే పులివర్తి నాని బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి క్రికెట్ ఫైనల్స్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు మల్లికార్జున, గోపినాథ్ రెడ్డి, హరీష్, గ్రామస్తులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# 20న కాణిపాకం వరసిద్దుని హుండీ ఆదాయం లెక్కింపు

**ఐరాల మేజర్‌న్యూస్:** ఈనెల 20 వతేదీ సోమవారం ఉదయం 7 గంటలకు కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి హుండీ కానుకలను స్వామి వారి ఆస్థాన మండపంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో కె.పెంచల కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్వామివారి హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమానికి ఆలయ అధికార్లు ఆలయ సిబ్బంది బ్యాంక్ అధికార్లు సకాలంలో పాల్గొనాలని ఆలయ ఈవో కోరారు.

# శివయ్య సేవలో రిటైడ్ డీజీపీ టాగూర్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహ స్తీశ్వర స్వామి దేవస్థానంనకు ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర రిటైర్డ్ డిజిపి ఆర్పి టాగూర్ ఐపీఎస్ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీ శ్వర స్వామి దేవస్థానంకు విచ్చేశారు. వారిని దేవస్థానం అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి. పిఆర్.ఓ రవి. ఆలయ అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.



# బ్రాహ్మణపల్లిలో జల్లికట్టు జోరు.... వేలాదిగా తరలివచ్చిన జనం

**- యువకులపై రంకేసిన కోడె గిత్తలు**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సంక్రాంతి ముక్కనుమ పండుగను పురస్కరించుకొని వెదురుకుప్పం మండలం బ్రాహ్మణపల్లి లో గురువారం జల్లికట్టు హుషారుగా జరిగింది. జల్లికట్టులో కోడెగిత్తలను అందంగా తీర్చిదిద్దారు. కొమ్ములు జీవ్వి రంగులు వేశారు. కోడగిత్తల కొమ్ములకు వివిధ ఆకృతులతో కూడిన చెక్క పట్టీలను కట్టారు. మరికొన్ని పశువులకు బహుమతులు కట్టారు. గ్రామ మధ్యలో అల్లేను ఏర్పాటు చేశారు. అల్లేకు ఇరువైపులా జనం నిలబడ్డారు. అల్లే నుండి పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ కోడెగిత్తలను జనం పైకి వదిలారు. జనం వైపు కోడెగిత్తలు పరుగులు తీసాయి. గిత్తలను నిలువరించడానికి యువకులు పోటీలు పడ్డారు. కోడెగిత్తల పరుగుల తాకిడికి యువకులు బేజారు పడ్డారు. గిత్తలను నిలువురించే ప్రయత్నంలో కోడెగిత్తల కింద పడి కొంతమంది గాయపడ్డారు. మరి కొంతమంది బహుమతులు దక్కించుకోవడంతో కేరింతలు కొడుతూ వెను తిరిగారు. జల్లికట్టు ను వీక్షించడానికి వేలాదిమంది తరలిరావడంతో బ్రాహ్మణపల్లి జనసంద్రంగా మారింది. జల్లికట్టును వీక్షించడానికి మిద్దెలను ఆశ్రయించి తిలకించారు. ఇదే రీతిలో కురివికుప్పంలో జల్లికట్టు వైభవంగా జరిగింది.









# గుంటప్ప తిరునాళ్లలో పోటెత్తిన భక్తజనం

- పులిగుండు పైకెక్కి ప్రకృతిని ఆహ్వాదిస్తున్న ప్రకృతి ప్రేమికులు
- పులి గుంటీశ్వరుడుని దర్శించుకున్న వేలాది మంది భక్తులు
- శేష వాహనంపై పార్వతి దేవి సమేత పులిగుంటీస్వరుడు గిరి ప్రదక్షిణ

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ వేడుకల్లో భాగంగా గుంటప్ప తిరునాళ్లు గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ కొండ చెట్టు తిరణాలకు జిల్లా నలుమూలల నుండే కాకుండా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి కూడా ఈ గుంటప్ప తిరునాళ్లు విచ్చేశారు. దీనిలో భాగంగా సంక్రాంతి పండుగ చివరి రోజైన పులిగుండు వద్ద పులిగుంటీశ్వర స్వామికి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగావస్తూ ఉంది. దీంతో పులిగుండు పరిసర ప్రాంతాల్లోని గ్రామ ప్రజలు సుప్రభాత సేవ నుండే స్వామి వారికి ప్రత్యేక అర్చన అభిషేకాలను నిర్వహిస్తారు. మరి కొంతమంది భక్తులు స్వామివారికి పొంగుల్లో నైవేద్యం సమర్పించి తముక్కులను చెల్లించుకున్నారు. అదేవిధంగా ఆలయం ముందున్న ధ్వజస్తంభం వద్ద కొబ్బరికాయలు కొట్టి ,కర్పూర హారతులతో స్వామివారికి హారతులు తమ ముక్కలు చెల్లించుకున్నారు. దీంతో ఆలయ నిర్వహకులు స్వామివారి దర్శనార్థం కొరకు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేసి స్వామి వారి దర్శన భాగము కల్పిస్తున్నారు. అదేవిధంగా పెనుమూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కామసాని విజయ్ కుమార్ రెడ్డి కుటుంబీకులు స్వామివారిని దర్శించుకుని. ఇప్పటినుండి స్వామివారి దర్శనం



కల్పించుకున్న భక్తులకు ప్రసాదల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా పార్వతీదేవి సమేత పులిగుంటి ఈశ్వరుడి గిరి ప్రదక్షణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులైన పార్వతి దేవి సమేత పులిగుంటి ఈశ్వర కలస విగ్రహాలకు ప్రత్యేక పూల అలంకరణతో శేష వాహనంపై స్థానిక దేవాలయం నుండి గుంటిపల్లి రోడ్డు, కన్నిక పురం రోడ్డు, కొత్త రోడ్డు, రణామిట్ట, దొడ్ల డైరీ రోడ్డు మీదుగా మేళతాళాలతో వైభవంగా గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ గుంటప్ప తిరణాల్లో భక్తులతో కిటకిటలాడారు. పెనుమూరు కి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గుంటి పల్లి పంచాయతీ పరిధిలో ప్రకృతి అందాలలో మధ్య సుమారు 1000 అడుగుల ఎత్తులో ఉన్న ఈ పులిగుండు సాక్షాత్తు పార్వతి, పరమేశ్వరుల ప్రతిరూపాల ఇక్కడ ప్రజలు నమ్ముతున్నారు. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ చివరి రోజున ఈ పులిగుండు వద్ద వెలసిన పార్వతి దేవి సమేత పులి గుంటీశ్వరుడు గుంటప్ప తిరునాళ్లు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ తిరునాళ్లలో పెనుమూరులోని రామలింగేశ్వర స్వామి పార్వతి దేవి సమేత ఈ తిరునాళ్ల ఉత్సవాల్లో విహారయాత్రకు వచ్చేవారని పూర్వీకులు చెబుతున్నారు. ఈ కొండ చుట్టూ తిరనాళ్లను చూసేందుకు వేలాది మంది భక్తులు ఇక్కడికి విచ్చేసి ఈ తిరునాళ్లలో పాల్గొంటారు. అదేవిధంగా మరికొంతమంది భక్తులు సుమారు వెయ్యి అడుగులు ఎత్తులో ఉన్న పులిగుండు పైకెక్కి ప్రకృతి అందాలను ఆహ్వాదిస్తున్నారు. ఈ కొండ చెట్టు తిరునాళ్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చిత్తూరు ఈస్ట్ సీఐ శ్రీనివాసులు, తాలూకా ఎస్ఐ రమేష్ బాబు, తవణంపల్లి ఎస్ ఐ చిరంజీవి, ఐరాల ఎస్ ఐ నరసింహులు, ఎన్ ఆర్ పేట ఎస్ఐ వెంకటసుబ్బమ్మ, 40 మంది పోలీస్ సిబ్బంది గుంటప్ప తిరణాల్లో ప్రత్యేక భద్రతను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రతాపరెడ్డి, నిర్వహకులు షణ్ముగం రెడ్డి, స్వామి వారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# సంచలన కథనాలకు కేంద్ర బిందువు 'నేటి దినపత్రిక సూర్య' : మున్సిపల్ కమిషనర్



**నాయుడుపేట, మేజర్‌న్యూస్ :** సంచలన కథనాలకు కేంద్ర బిందువు నేటి దినపత్రిక" సూర్య' అని, ప్రజా సమస్యలపై గళమెత్తిందని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజులుల్లా కొనియాడారు. సమస్యలు లేవనెత్తడమే కాదువాటి పరిష్కారానికి పాటు పడడంలో అలుపెరగని పోరాటం సాగించిన ఘనత 'సూర్య'కు సొంతమని ప్రశంసలు కురిపించారు. 18 ఏళ్లుగా ప్రతికా రంగంలో చెరగని ముద్ర సొంతం చేసుకున్నదని పేర్కొన్నారు. గురువారం నేటి దినపత్రిక' సూర్య' నూతన క్యాలెండర్ (2025)ను నాయుడుపేట డివిజన్ రిపోర్టర్ లక్ష్మణ్ సమక్షంలో మున్సిపల్ కమిషనర్, వైకాపా సీనియర్ నాయకుడు ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కటకం జయరామయ్య మున్సిపల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మండలంలో నేటి దినపత్రిక' సూర్య' సాగించిన ప్రజా పోరాటాలను, సమస్యలపై ప్రచురించిన కథనాలను ప్రస్తావించారు. అవినీతి, అక్రమాలపై వరుస కథనాల ద్వారా సంచలనాలకు కేంద్ర బిందువుగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రజా పక్షమే ధ్యేయంగా విలువలు, వాస్తవాలకు కట్టుబడి వార్తలను ప్రచురించడంలో నేటి దినపత్రిక" సూర్య" తన ముద్ర చాటుతోందన్నారు.



**–ప్రజల పక్షాన నిలిచే ఏకైక పత్రిక సూర్య దినపత్రిక : ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు**

పేద ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సూర్య దినపత్రిక పని చేయాలనిసమాజంలోని అక్రమాలపై అక్షరాలను సంధిస్తూ విజయాల వెలుగు అందిస్తున్న నేటి దినపత్రిక" సూర్య"దినపత్రిక మరింత దూసుకపోవాలని వైకాపా ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కటకం జయరామయ్య అన్నారు. పత్రికల విలువలు పాటిస్తూ సమాజంలో జరుగుతున్న మంచి చెడులను ప్రజలకు వివరిస్తూ సారథిగా నిలుస్తోందన్నారు. నేటి దినపత్రిక "సూర్య" యజమాన్యంకు, సిబ్బందికి, జర్నలిస్టులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రజల పక్షాన నిలిచి పేరొందిన పత్రిక : డిఎస్పీ చెంచు బాబు**

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజల పక్షాన నిలిచి పేరొందిన పత్రిక "సూర్య" దినపత్రిక అని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఎప్పటికప్పుడు సూర్య దినప త్రికలో వార్తలు ప్రచురిస్తూ పాఠకుల ఆదరణ అభిమానాలు పొందు తుందని డిఎస్పీ చెంచుబాబు అన్నారు. గురువారం డీఎస్పీ కార్యాలయంలో సూర్యదిన పత్రిక 2025 నూతన క్యాలెండర్‌ను డిఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికీ అవే జర్నలిజం విలువలను పాటిస్తూ, ప్రజల సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి, ప్రభుత్వ పని తీరును ప్రజలకు చెరవేయడంలో నేటి దినపత్రిక" సూర్య" కృషి అభినందనీయమన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుక వెళ్లడమే కాకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుక వెళ్తుందన్నారు. సంచలన కథనాలు, సమాజాన్ని చైతన్య పరిచే కథనాలు ఎన్నో ప్రచురిస్తూ సూర్య నేటి దినపత్రిక ముందుందన్నారు. అనంతరం డీఎస్పీ సూర్య దినపత్రిక యాజమాన్యానికి పాత్రికేయులకు పాఠకులకు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

**సమగ్ర కథనాల సమాచార మాలిక : తహశీల్దార్**

సమగ్ర కథనాల సమాచార మాలిక నేటి దినపత్రిక "సూర్య" అని నాయుడుపేట తహశీల్దార్ రాజేంద్ర అన్నారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో 2025 నూతన క్యాలెండర్ తహశీల్దార్ ఆవిష్కరించి సూర్య దినపత్రిక యాజమాన్యానికి, రిపోర్టర్లకు, పాఠకులకు నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్ళడమే కాకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తుందన్నారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని పాఠకులకు అందించడంలో ముందుందన్నారు. సమజాన్ని చైతన్య పరచడంతో పాటు సంచనల కథనాలతో నేటి దినపత్రిక "సూర్య"ముందుందన్నారు. ఈ కార్యక్రమాల్లో నేటి సూర్య దినపత్రిక పాత్రికేయులు సులూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఆనంద్, నాయుడుపేట డివిజన్ పాత్రికేయులు లక్ష్మణ్, తడ పత్రికేయులు గురవయ్య, దొరవారి సత్రం రిపోర్టర్ రమేష్, సూళ్లూరుపేట రూరల్ రిపోర్టర్ చెంగయ్య , తదితరులు పాల్గొన్నారు.



# ఏపియన్ బాడీ బిల్డింగ్ గేమ్స్‌కు తోటి వెంకటేష్

- మిస్టర్ ఇండియా పోటీల్లో కె.జి.హైడ్రోలిక్ జిమ్ కోచ్ తోటి వెంకటేష్ ద్వితీయ స్థానం
- మేలో థాయిలాండ్‌కు ప్రయాణం
- అభినందించిన సర్పంచ్ కె.జి రోస్ రెడ్డి

**పుత్తూరు (పిచ్చాటూరు): మేజర్‌న్యూస్:** ఏపియన్ బాడీ బిల్డింగ్ గేమ్స్‌కు తోటి వెంకటేష్ ఎంపికయ్యానట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాడీ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రకటించారని పిచ్చాటూరు సర్పంచ్, కె.జి. హైడ్రోలిక్ జిమ్ వ్యవస్థాపకుడు కె.జీ రోస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కె.జి. హైడ్రోలిక్ జిమ్ ఆవరణంలో జరిగిన కోచ్ తోటి వెంకటేష్ శాలువతో సత్కరించి, మెడల్, ట్రోఫీ అందించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కె.జి.రోస్ రెడ్డి మాట్లాడుతూ మధ్యప్రదేశ్ ఇండొర్ లో ఎంపీ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ నిర్వహించిన మిస్టర్ ఇండియా జాతీయ బాడీ బిల్డింగ్, మెన్ ఫిజిక్ చాంపియన్ షీప్ 60 కేజీల జూనియర్ విభాగం కె.జి. హైడ్రోలిక్ జిమ్ కోచ్ తోటి వెంకటేష్ జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించినట్లు చెప్పారు . మేలో జరిగే థాయిలాండ్‌లో నిర్వహించే ఏషియన్ బాడీ బిల్డింగ్ పోటీలకు వెళ్తున్నట్లు తెలిపారు. మిస్టర్ ఇండియా పోటీల్లో ద్వితీయ స్థానం, ఏషియన్ పోటీలకు ఎంపిక కావడంతో పిచ్చాటూరు కె.జి. హైడ్రోలిక్ జిమ్ కోచ్ తోటి వెంకటేష్ పలువురు అభినందించారు.అనంతరం మిస్టర్ ఇండియా విజేత జిమ్ కోచ్ తోటి వెంకటేష్ మాట్లాడుతూ దీర్ఘకాలం కష్టానికి ప్రతిఫలం విజయమన్నారు. విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు.



# ప్రయాగ్ రాజ్ లో శ్రీవారి కల్యాణాలు వైభవంగా నిర్వహించాలి : టీటీడీ ఈఓ



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఉత్తర ప్రదేశ్ ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంబ మేళలో టిటిడి నిర్వహించనున్న శ్రీవారి కల్యాణోత్సవాలను వైభవంగా నిర్వహించాలని టిటిడి ఈఓ జె. శ్యామల రావు అధికారులను ఆదేశించారు. ప్రయాగ్ రాజ్ సెక్టార్ – 6లో టిటిడి చేపడుతున్న రోజువారి కార్యక్రమాలపై టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈఓ మాట్లాడుతూ జనవరి 18, 26, ఫిబ్రవరి 3, 12 తేదీల్లో జరుగనున్న శ్రీవారి కల్యాణోత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఉత్తరాది భక్తులు విరివిగా వచ్చే అవకాశం ఉంటుం దని, భక్తుల రద్దీకి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా జనవరి 29న మౌణి అమావాస్య, ఫిబ్రవరి 3న వసంత పంచమి, ఫిబ్రవరి 12న మాగ పౌర్ణమి, ఫిబ్రవరి 26న శివరాత్రి లాంటి ప్రధాన రోజుల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని, టిటిడి విజిలెన్స్ అధికారులు, ప్రయాగ్ రాజ్ పోలీసులు సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు ఉచితంగా ఇచ్చే చిన్న లడ్డూలను సమకూర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో టిటిడి జేఈఓ వీరబ్రహ్మం, సిఈ సత్యనారాయణ, హెచ్‌డి పిపి అడిషనల్ సెక్రటరీ రామ్‌గోపాల్, ప్రోగ్రాం అధికారి రాజగోపాల్, విజీవో సదాలక్ష్మీ పాల్గొనగా, వర్చువల్ సమావేశం ద్వారా హెచ్‌డిపిపి సెక్రటరీ శ్రీరామ్ రఘునాథ్, గుణభూషణ్ రెడ్డి, డిప్యూటీ ఈఓ లోకనాథం పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన సుధాకర్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్రం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుని గంగా ధర నెల్లూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్య దర్శి మరకాల కుప్పం సుధాకర్ కలిశారు. నారా వారిపల్లెలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను పరిష్కరించాలి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** నెలరోజులపాటు ప్రభుత్వం నిర్వహించిన రెవిన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి హంగేరి ఓబులరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పలమనేరులో జరిగింది. జిల్లాక మిటీ సమావేశం ఆయన మాట్లాడుతూ జిల్లా లో భూసమస్యలు తీవ్రంగా వున్నాయి. వాటిని వెంటనే పరిష్కరించ టానికి రెవిన్యూ సదస్సులు నిర్వహించింది కానీ వాటి నిర్వహణ తీరు చూస్తే ఆ లక్ష్యంనెరవేరేలా లేదని అన్నారు. గత ప్రభుత్వ తీరుకు భిన్నంగా ఏమీ ఈ ప్రభుత్వం వ్యవహరించడం లేదనే భావన ప్రజల్లో వస్తున్న దని చెప్పారు. రిసర్వే పేరుతో గత ప్రభుత్వం భూ యజమానులకు కంటి మీద కునుకు లేకుండా చేసింది.ఎలాంటి వారందరికీ న్యాయం చేసి తన నిజాయితీ నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో భూసమస్యలు పరిష్కారానికి అసైన్మెంట్ కమిటీల వంటి ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి తద్వారా తక్షణ శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** బాలాజీ కాలనీ వద్ద వెలిసిన సాయి బాబా ఆలయంలో గురువారం ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకం, హోమం, సాయి వ్రతం, కుంకుమార్చనలు,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించిన భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాంశెట్టి రాజశేఖర్, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలంలోని రాఘవేంద్ర పురం గిరిజన కాలనీలోని 50 కుటుంబాలకు గురు వారం దుప్పట్లు పంపిణీ చేశారు.కొత్తగుంట టిఎంఆర్ ప్రిన్సిపల్,సామాజిక సేవా కార్యకర్త,మల్లాంకు చెందిన ఎస్ కె రహంతుల్లా ఆధ్వర్యంలో పేద గిరిజన కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేశారు.నెల్లూరు నగరానికి చెందిన మహతి పెయింట్స్ అధినేత మురుగేషన్ కుమారుడు ఆత్విక్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రహంతుల్లా చెప్పారు.దాతల సహకారంతో విద్యలో రాణిస్తూ,ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు చేయూత అందించి,పేదలకు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టామన్నారు.ఆయనతో పాటు టిఎంఆర్ మేనేజర్ ఆశా శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పలమనేరు వైసీపీకి ఆకుల గజేంద్రప్రసాద్ బిగ్ షాక్



**పలమనేరు మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో వైసీపీ ఘోరంగా ఓటమి పాలైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ పార్టీకి కొంతమంది సీనియర్ నేతలు రాజీనామా చేసి ఇతర పార్టీల్లోకి చేరిపోగా, మరి కొంతమంది నేతలు స్తబ్దుగా ఉండిపోయారు. తాజాగా బుధవారం పలమనేరు నియోజకవర్గ నేత,రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి ఆకుల గజేంద్ర ప్రసాద్ ఆపార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పదవికి రాజీనామా చేసి బిగ్ షాక్ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోని గంగ వరంలో ఆయన కార్యాల యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈప్రకటన చేశారు.

## వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లపై సమీక్ష

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వైకుంఠ ద్వార దర్శనం ఎస్ఎస్‌డి టోకెన్లపై గురువారం సాయంత్రం ఉన్నతాధికారులతో టిటిడి ఈవో జె.శ్యామలరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. జనవరి 19న వైకుంఠ ద్వార దర్శనం ముగుస్తున్నందున ఎస్ఎస్‌డి టోకెన్లపై టిటిడి ఈవో జె శ్యామలరావు, అదనపు ఇఓ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈఓ వీరబ్రహ్మం, జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, ఎస్పీ మణికంఠ చందోలు, తదితర అధికారులతో కలిసి సమీక్షించారు. తిరుమల ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం చివరి రోజు ఎస్ఎస్‌డి టోకెన్ల జారీ శుక్రవారం (జనవరి 17)తో ముగిసే అవకాశం ఉంది.జనవరి 20న దర్శనం కోరే భక్తులకు జనవరి 19న ఎస్ఎస్‌డి టోకెన్లు జారీ చేయబడవు. వారు సర్వదర్శనం క్యూ లైన్‌లో మాత్రమే శ్రీవారి దర్శనం చేసుకోవాల్సి ఉంటుంది. జనవరి 19న ఆఫ్‌లైన్‌లో శ్రీ వాణి టిక్కెట్లు జారీ చేయబడవు.అదేవిధంగా, జనవరి 20న టీటీడీ ప్రోటోకాల్ భక్తులను మినహాయించి వీఐపీ బ్రేక్ దర్శనం రద్దు చేసింది. ఈ కారణంగా జనవరి 19న వీఐపి బ్రేక్ దర్శనం కోసం ఎటువంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. పైన పేర్కొన్న సూచనలను దృష్టిలో ఉంచుకుని భక్తులు తమ తిరుమల యాత్ర ప్రణాళికను రూపొందించుకుని టిటిడికి సహకరించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో జీఎం ఐటీ శేషా రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, వీజీవో సదాలక్ష్మి తదితర అధికారులు హాజరయ్యారు.

## మరమ్మతులకు నోచుకున్న దళితవాడ రహదారి

**- మరమ్మతులు చేయాలని దళితుల విజ్ఞప్తి**

**ఐరాల మేజర్‌న్యూస్:** మండలంలోని కోళ్ళ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కమతం పల్లి దళితవాడకు వెళ్లే దారి ఒక సంవత్సరంగా కాలంగా మరమ్మతు లకు నోచుకొనడం చేత దారిలో నడవాలంటే ఎక్కడ కాళ్ళు ఇరుగు తోందోని భయాందోళనకు గురికావాల్సి వస్తోందని సంబందిత అధికార్లు దారి మరమ్మతులు చేయాలని దళితులు విజ్ఞప్తిచేస్తున్నారు. గతంలో కమతంపల్లి దళితవాడకు వెళ్లే రహ దారి లోకాలవ ఉన్నందున వర్షం వస్తే చాలు కాలువలో నీరు ప్రవ హిస్తుంది.దీంతో వర్షపు నీటిలో దిగి వెళ్లేవారు. అందుచేత 5 సంవత్సరాలు క్రితం కాలవ పైన డ్యామ్ తరహాలో దారికి ఇరువైపులా రెండు గోడలు నిర్మించి దారి ఏర్పాటు చేశారు. అయితే గత ఏడాది వర్షాకాలంలో కురిసిన వర్షానికి కాలువలో వర్షపు నీరు భారీగా ప్రవహించడం చేత రెండు గోడల మధ్య దారిలో ఏర్పాటు చేసిన రాతి బండలు నెల మట్టం కావడం చేత ప్రస్తుతం కమతం పల్లి దళిత వాడకు దారి లేక అనేక అవస్తులు పడుతున్నామని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదివరకే దళిత వాడకు వెళ్లే మరమ్మతులకు నోచుకున్న రహదారిని మరమ్మతులు చేయాలని అనేక సార్లు సంభదిత సచివాలయంలోని అధికార్లు దృష్టికి తీసికెళ్లిన పట్టించుకొనే నాధుడే కరవయ్యారని దళితులు ఆరోపిస్తున్నారు. కాబట్టి ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికార్లు స్పందించి కమతంపల్లి దళిత వాడకు వెళ్లే మరమ్మతులకు నోచుకున్న రహదారిని మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించాలని కమతంపల్లి పలువురు దళితులు కోరుతున్నారు.






## రోడ్డు ప్రమాదాలు నివారణకు సహకరించండి

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి వాహనదారులు రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రతి ఒక్కరూ సహకరిం చాలని శ్రీకాళహస్తి రెండవ పట్టణ సీఐ వెంకటేశులు విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రతా పక్షోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు శ్రీకాళహస్తి రెం డవ పట్టణ సీఐ వెంకటేశులు ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాహన చోదకులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవన్నారు. వాహనం నడిపే సమయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. అతివేగం పనికి రాదన్నారు. ఓవర్ టేక్ చేసే సమయంలో చాలా జాగ్రత్త అవసరం అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపకూ డదన్నారు. అదేవిధంగా సెల్ ఫోన్ లో మాట్లాడకూడద న్నారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్లు మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎఫ్ చక్రవర్తి, అసిస్టెంట్ మేనేజర్ చిట్టెమ్మ, యూనియన్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఘనంగా పార్వేట ఉత్సవం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామివారి ఆలయంలో గురు వారం పార్వేట ఉత్సవం ఘనంగా జరిగింది. ప్రతి ఏడాదీ సంక్రాంతి కనుమ పండుగ పార్వేట ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా సాయంత్రం 4 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామి వారు, శ్రీ ఆండాళ్ అమ్మవారి ఉత్సవమూర్తులను ఆలయం నుంచి రేణిగుంట రోడ్డులోని పార్వేట మండపానికి ఊరేగింపుగా తీసుకెటళ్లారు. అక్కడ ఆస్థానం నిర్వహించారు. స్వామివారి వేటను తిలకించడానికి పార్వేట మండపానికి విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసారు. తిరిగి నగరవీధుల్లో ఊరేగింపుగా ఉత్సవమూర్తులను సాయంత్రం 6 గంటలకు ఆలయానికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి స్థానిక ఆలయాల డెప్యూటీ ఈవో శాంతి, ఆలయ అర్చకులు, ఇతర అధికార ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ప్రోగ్రాం సద్వినియోగం చేసుకోండి



**యాదమరి, మేజర్‌న్యూస్:** యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెరియంపాడి గ్రామం లో 104 సంచార వైద్య వాహనంతో పాటు వైద్య సిబ్బంది హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ మాట్లా డుతూ పేద ప్రజలకు ఎలాంటి ఖర్చు లేకుండా వారి గ్రామాల్లోనే అవసరమైన వైద్య సేవలు అం దించే నిమిత్తం ప్రభుత్వం 104 సంచార వైద్య వాహనం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కాన్సెప్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించింది అన్నారు. ప్రతినెల మూడవ గురువారం మీ గ్రామానికి వైద్య సిబ్బంది వచ్చి మీకు అవసరమైన మాత్రలు మందులు ఉచితంగా అందిస్తారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ పిలుపు నిచ్చారు. సిహెచ్ఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 14 రకాల వైద్య పరీక్షలతో పాటు చిన్న చిన్న వ్యాధులకు చికిత్సల నిమిత్తం చేసి అవసరమైన మందులను ఉచితంగా అందిస్తామన్నారు. దీర్ఘకాలిక వ్యాధులైన చక్కెర వ్యాధి, రక్తపోటు, లాంటి వాటికి పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులను ఉచితంగా అందిస్తామన్నారు. మీ ప్రాంతంలో ఉన్న గర్భవతులను కూడా క్రమం తప్పకుండా ఈ వాహనం వద్దకు వచ్చి వైద్య పరీక్షలు చేసుకోవాలని సిహెచ్ఓ లక్ష్మీనారాయణ సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సురేంద్ర నాథ్ రెడ్డి, ఎం ఎల్. హెచ్. పి భానుప్రియ, మహిళా ఆరోగ్య కార్యకర్త విజయ కుమారి, రవికుమార్,ఆశా కార్యకర్తలు లీలావతి, కుమారి, వసంత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముగిసిన సంక్రాంతి సంబరాలు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగు వారి అతి పెద్ద పండుగ సంక్రాంతి. మండల వ్యా ప్తంగా మూడు రోజులపాటు సంక్రాంతి సం బరాలను మండలంలోని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా మొదటి రోజు భోగి పండుగ కావడంతో మండలంలోని ప్రజలు అందరూ వారి వారి ఇంటి వద్ద భోగి వేసుకొని వచ్చిన బంధుమిత్రులతో సుఖ సంతోషాలతో జరుపుకున్నారు. రెండవ రోజు మకర సంక్రాంతి కావడంతో మండలంలోని 24 పంచాయతీలోని ప్రజలందరు భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. మూడవ రోజు కనుమ పండుగ కావడంతో మండలంలోని శిరసనంబేడు గ్రామంలో సిద్దలయ్య స్వామికి, రోశనూరు గ్రామంలో భూపతేస్వర స్వామికి, తల్వాయిపాడు గ్రామంలో ఉన్న వీర్లయ్య స్వామి కి,చెంబేడు గ్రామంలో వీర భద్రయ్య స్వామి వారికి ఘనమైన పూజలు నిర్వహించి ఉత్సవ మూర్తులను ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు.మండలంలోని తల్వాయిపాడు గ్రామంలో జరిగిన వీర్లయ్య స్వామి వారి ఉత్సవాలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి డా.పరసా రత్నం, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్, సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులుగా విచ్చేసి స్వామి వారి కృపా కటాక్షములు పొందుకున్నారు. ఈ మూడు రోజులపాటు మండల వ్యాప్తంగా జరిగిన పలు కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

## కొత్తపేటలో సంప్రదాయ పోటీలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కొత్తపేటలో సంక్రాంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిం చారు. ఈ వేడుకలలో భాగంగా కొత్తపేట టిడిపి ఇన్చార్జ్ ముఖేష్ ఆధ్వర్యంలో హిందూ సాంప్రదాయం ఉట్టిపడేలా మహిళలకు రంగవల్లి పోటీలు, చిన్నారులకు సైకిల్ పోటీలు, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్, ఫ్రాగ్ రేస్ వంటి పోటీలు, యువతకు ఉట్టి కొట్టే పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిమను కనబరిచిన వారికి మాజీ ఏఎంసీ చైర్మన్ సత్యంద్రశేఖర్ ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమానాలను అందజేసి ప్రోత్సహించారు. అనంతరం కనుమ పర్వదినాన్ని పురస్కరించుకొని సాంప్ర దాయ పద్ధతిలో నిర్వహించిన జల్లికట్టు స్థానికులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయ కులు సుకుమార్, మునియప్ప, మురళి, ఉదయ్ కుమార్, వాసు, జయమ్మ,తదితరులు పాల్గొన్నారు.






# సంక్రాంతి తిరుగు ప్రయాణికుల రద్దీ

### - పర్యవేక్షించిన డిపిటిఓ

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** సంక్రాంతి సెలవులు ముగియడంతో వారి వారి స్వస్థలాలకు వెళ్లే క్రమంలో భక్తుల రద్దీ అధికంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు నడిపే విధంగా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లాలోని వివిధ డిపో మేనేజర్లకు జిల్లా ప్రజా రవాణా అధికారి జి. నరసింహులు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం ఈ మేరకు తిరుపతి సెంట్రల్ బస్ స్టేషన్‌ను సందర్శించి తిరుగు ప్రయాణికుల రద్దీని అలాగే తిరుమలకు వెళ్లే భక్తుల రద్దీని ఆయన పర్యవేక్షించారు.

## ఆర్యవైశ్యుల వనభోజనం



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్య వైశ్యులు కనుమ పండుగ మరసటి రోజున వన భోజన (గోటు)కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఉదయం 6 గంటలకు ఆర్యవైశ్యులందరూ కలిసి వన భోజన కార్యక్రమానికి వెళ్తారు. ఉదయం కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పూజలు నిర్వహిస్తారు. మహిళలందరూ కలిసి వంట కార్యక్రమాలు చేపడతారు. వంటలు పూర్తయిన మళ్లీ మధ్యాహ్నం పూజ చేస్తారు. పూజ తర్వాత అందరూ కలిసి సహపంక్తి భోజనం చేస్తారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు చేపడతారు. ఈ కార్యక్రమంలో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేస్తారు. ఈ కార్యక్రమం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మల్లికార్జున శెట్టి మరియు సంఘ సభ్యులు అందరూ కలిసి అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. సంఘ సభ్యులు మల్లికార్జున శెట్టి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా వనభోజన కార్యక్రమం జరుపుకుంటామని తెలిపారు. 4

## జక్కా వెంకయ్య శ్రామిక నగర్‌లో వైభవంగా సంక్రాంతి సంబరాలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరులోని జక్కా వెంకయ్య శ్రామిక నగర్ లో సిపిఎం శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, సిఐటి యు ప్రజా సంఘాల నాయకుల ఆధ్వ ర్యంలో గురువారం సాయంత్రం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కామ్రేడ్. సీతా రాం ఏచూరి స్మారక "ముగ్గుల పోటీలు" సంక్రాంతి సంబరాలలో భాగంగా ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా గూడూరు తాసిల్దార్ సి.చంద్రశేఖర్, డాక్టర్‌ఎం ప్రవీణ్, విచ్చేసి ముగ్గులు పోటీలలో విజేతలుగా గెలుపొందిన మహిళలకు ప్రైజ్‌లు అందజేయడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు టి.వెంకటరామిరెడ్డి. భవన నిర్మాణ సంఘం సీనియర్ నాయకులు పుట్టా శంకరయ్య, పామంజి మణి, బి.వి. రమణ య్య, ఎస్.సురేష్, అడపాల ప్రసాద్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఉదయ భాస్కర్, వెంకటేశ్వర్లు బల్లి గోవర్ధన,మదన్,బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల కౌన్సిల్ అధ్యక్షులుగా వరదరాజులు



**యాదమరి, మేజర్‌న్యూస్:** జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ మండల అధ్యక్షులుగా పి.వరదరాజులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వరదరాజులు మాట్లాడుతూ తనను ఎంపిక కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. యాదమరి మండలంలో తనకు అప్పగించిన భాద్యతను శక్తివంచన లేకుండా నిర్వహిస్తానని తెలిపారు.

## రీ సర్వే గ్రామాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**గుడిపాల: మేజర్ న్యూస్:** మండలంలో జరిగే రీ సర్వే గ్రామాన్ని జాయింట్ కలెక్టర్ విద్యా దరి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ గుడిపాల మండలంలో శ్రీరంగంపల్లి రెవెన్యూ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద రీ సర్వే చేస్తున్నట్లు తెలిపారు. భూ తగా దాలను పరిష్కరిం చడానికే రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రీ సర్వే జరిగేటప్పుడు రైతులందరూ తమకు సంబంధించిన పత్రాలు సమర్పిస్తే పరిశీలించి సమస్యను పరిష్కరిస్తార న్నారు. తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి లతోపాటు మండల సర్వేయర్, వీఆర్వోలు వెంట ఉన్నారు.



# ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉంది : ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం స్వామి వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద శాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా వికాస కేంద్రాన్ని శాప్ చైర్మన్ రవి నాయుడుతో కలిసి శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ క్రీడా మైదానాన్ని ఇండోర్ కేంద్రాన్ని నిర్వీర్యం చేయగా కూటమి ప్రభుత్వం రాగానే దీనిపై దృష్టి సారించి దీనిని ఆధునీకరించి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో క్రీడా వికాస కేంద్రాన్ని బాగుపరిచి దానికి కావాల్సిన మరమ్మత్తులకు నిధులు, పరికరాలు కావాలని పట్టు పట్టి మరి ఆచరణలోకి తీసుకువచ్చిన కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి అని తెలిపారు, గతంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి దీనికి పునాదివేయగా వారి కుమారుడు సుధీర్ రెడ్డి ముందుకు తీసుకువెళ్లడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, క్రీడా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# డ్రైవర్లు రక్షణాత్మక డ్రైవింగ్ చేసినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చు : ఎంవిఐ శ్రీనివాస్

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** ఏపీఎస్‌ఆర్టీసీలో పనిచేసే ప్రతి ఒక్క డ్రైవరు నిష్ణాతులు కాబట్టి రక్షణాత్మక (డిఫెన్స్) చేసినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని తిరుపతి ప్రాంతీయ రవాణా శాఖకు చెందిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎంవిఐ) వి. శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఏపీఎస్‌ఆర్టీసీ ప్రధాన కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు గురువారం (16వ తేదీ) నుండి ఫిబ్రవరి 15 వరకు రోడ్డు భద్రత మాసోత్సవాల భాగంగా జిల్లాలోని వివిధ డిపోలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం తిరుపతి డిపో నందు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంకు ఎంవిఐ శ్రీనివాస్,ఆర్టీసీ తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి జి.నరసింహులు ముఖ్య అతిథులుగా విచ్చేసి,డ్రైవర్లకు తగు సూచనలు,సలహాలు అందజేశారు. ప్రతి ఒక్క డ్రైవర్ ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలని,అలాగే ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా స్థానిక అలిపిరి డిపోలో జరిగిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా




తిరుమల ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ హరిప్రసాద్ తోపాటు ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి జి నరసింహులు విశిష్ట అతిధులుగా,ఏవి అండ్ ఎస్ ఓ రాజశేఖర్,విజిలెన్స్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం లు హాజరయ్యి రోడ్డు భద్రతపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి డిపో మేనేజర్ టి.బాలాజీ, బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ డి.రామచంద్ర నాయుడు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తితో కొలిస్తే కొంగుబంగారం ఇచ్చే వరాల తల్లి ఆరిమానిగంగమ్మ



**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** భక్తితో కొలిస్తే కొంగుబంగారం ఇచ్చే వరాల తల్లి ఆరిమని గంగమ్మ అని చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు సి ఆర్ రాజన్ అన్నారు. గురువారం ఎస్ఆర్ పురం మండలం ఆరిమాకుల్లో పల్లెల్లో వెలసిన శ్రీ ఆరిమాని గంగమ్మ సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా ఆరిమానీ గంగమ్మ సేవలు చిత్తూరు జిల్లా అధ్యక్షుడు సిఆర్ రాజన్ పాల్గొన్నారు ఆలయ నిర్వాహకులు పార్టీ నాయకులు మేల తాళాలతో జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్ కు స్వాగతం పలికారు అలాగే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు ఆరిమాని గంగమ్మ సంక్రాంతి ఉత్సవ ఆదాయం మొత్తం ఆరు లక్షల 40వేల 990 రూపాయలు. వచ్చింది ..సేవ టికెట్ల ద్వారా రెండు లక్షల21వేల 735 రూపాయలు. తాత్కాలిక హుండీ ద్వారా2 లక్షల 42వేల999 రూపాయలు. శాశ్వత ఉండి ద్వారా లక్ష 76వేల 256 రూపాయలు వచ్చిందని ఆలయ ఈవో తిమ్మారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో తిమ్మారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జై చంద్రబాబు నాయుడు టిడిపి నాయకులు రాజశేఖర్ నాయుడు, సాఫ్ట్వేర్ బాలు మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు,ఆలయ కమిటీ నిర్వహకులు ధనుంజయ నాయుడు జలేంద్ర నాయుడు,దామునాయుడు వెంకటరమణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనంబోల్తా : ముగ్గురికి గాయాలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అక్కిం వారి పల్లిజాతీయ రహదారి వద్ద గురువారం ద్విచక్ర వాహనం బోల్తా పడి ముగ్గురికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది వివరాల్లోకెళ్తే పలమనేర్ కు చెందిన మురళి(19) బాలు(20) భార్గవ(20) లు ద్విచక్ర వాహనంలో వెళ్తూ సూచిక బోర్డులను ఢీకొనడంతో ద్విచక్ర వాహనం బోల్తా పడింది వీరిని 108 వాహనం ద్వారా మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన టీడీపీ నేత గాలి మురళి నాయుడు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లిలో కనుమ పండుగ సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల సమస్యలను వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, పొయ్యి మాజీ ఎంపిటిసి బత్తల విజయ్ కుమార్ నాయుడు, తెలుగు యువత నాయకులు నానీ. అనంతరం లోకేష్ స్పందిస్తూ విజయవాడ పార్టీ కార్యాలయానికి రావలసినదిగా ఆదేశించారు.

## రేపు వేమన పద్య పోటీలు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన వేమన పద్య పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు పి తులసీనాథం నాయుడు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు కళామందిరంలో పోటీలు ఉంటాయన్నారు. 100కు పైగా పద్యాలు చెప్పగలిగే పిల్లలందరికీ బహుమతులు అందిస్తామన్నారు.

## ఎక్సైజ్ పోలీసులు ఇంటింటికి సర్వే

**గుడిపాల మేజర్‌న్యూస్:** మండలంలోని రాసన పల్లి గ్రామంలో ఎక్సైజ్ పోలీస్‌లు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహిస్తున్నట్లు చిత్తూరు అర్బన్ ఎక్సైజ్ సీఐ శ్రీహరి రెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సారా రహిత గ్రామాలుగా మార్చాలనే లక్ష్యంతో నవోదయం 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామాలలో నాటు సారా తయారీ, విక్రయాలకు దూరంగా ఉండాలనే లక్ష్యంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే రాసన పల్లి లో ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి ఆధార్,రేషన్ కార్డు, సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే నిర్వహించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

### రహదారి భద్రతా మాసోత్సవాల గోడపత్రికలు, బ్యానర్లు, కరపత్రాలను ఆవిష్కరించిన కలెక్టర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మోటార్ వాహన చట్టం 1988 ప్రకారం అమలు చేయవలసిన నిబంధనలకు సంబంధించిన రహదారి భద్రత, హెల్మెట్ ధారణ, రహదారి నియమ నిబంధనల ట్రాఫిక్ సిగ్నల్స్‌కు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టర్ చాంబర్‌లో జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు రవాణా శాఖ వారిచే నిర్వహించనున్న 36వజాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు- 2025 నిర్వహణకు సంబంధించి గోడ పత్రికలు, బ్యానర్లు, కరపత్రాలను రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మోటర్ వాహనాల నిబంధనలకు సంబంధించి ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, చిన్న, మధ్య, భారీ వాహనాలు డ్రైవింగ్ చేయునప్పుడు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, డ్రైవింగ్‌లో సెల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, అధిక బరువు తీసుకెళ్లటం, అతివేగంగా వెళ్లడంపై తదితర అంశాలపై జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిని చైతన్యవంతులుగా చేసి ప్రమాద రహిత డ్రైవింగ్ చేయడమే ప్రధాన లక్ష్యంగా డ్రైవర్లు ముందుకు వెళ్ళేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులైన రవాణా, పోలీసు శాఖలపై ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈరోజు నుంచి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించబోయే రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా జాగ్రత్తగా పర్యవేక్షించాలని రవాణా శాఖ అధికారి మురళీమోహన్‌ను కలెక్టర్ ఆదేశించారు. 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు ప్రధాన శీర్షికగా "రహదారి భద్రత ప్రచారం - శ్రద్ధ వహించండి" అని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని తదనుగుణంగా రహదారి భద్రతపై వాహనదారులకు, కాలేజీ విద్యార్థులకు మోటార్ వాహనాల నిబంధనల అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తూ ప్రచారం చేస్తామని కలెక్టర్‌కు జిల్లా రవాణా అధికారి శాఖ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మోటార్ వాహన తనిఖీ అధికారులు సుబ్రహ్మణ్యం, మోహన్ కుమార్, ఆంజనేయ ప్రసాద్, వెంకటరమణ నాయక్, ఆంజనేయవర్మ, పరిపాలన అధికారి శ్రీనివాసులు, అధికారులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండానే ఎడ్లబండ్ల పోటీలు

### నాయుడుపేటలో తొలిసారిగా ఎడ్ల బండ్ల పోటీలు
### ఒక వ్యక్తి ప్రాణాల మీదకు తీసుకొచ్చిన నిర్వాహకుల నిర్లక్ష్యం
### ప్రజల ప్రాణాలతో చెలగాడాలాడిన ఎడ్ల బండి పోటీల నిర్వాహకులు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగల సందర్భంగా తొలిసారిగా ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహించారు టిడిపి నాయకుల సహకారంతో ఈ మధ్య కాలంలోనే వైసీపీ నుంచి టిడిపిలో చేరిన నాయుడుపేట పట్టణానికి చెందిన కొంతమంది టీడీపీ ద్వితీయ శ్రేణి నాయకులు కలిసి ఈ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, సూళ్లూరుపేట టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, టిడిపి సీనియర్ నాయకులు శిరసనం భేటీ, విజయ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్.కే.రఫీ, టిడిపి యువ నాయకులు నెలవల.రాజేష్ మరి కొంతమంది టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ పోటీలకు మీడియాకు గాని, పోలీసులకు గాని సమాచారం లేకపోవడం విశేషం.

**అనుమతులు లేకుండానే పోటీలు...**

ఈ పోటీలను అనుమతులు లేకుండానే నిర్వహించడం జరిగిందని పోలీసులు తెలియజేశారు. సాధారణంగా ఇలాంటి పోటీలు ఏవైనా నిర్వహించే సమయంలో ముందుగా పోలీసుల అనుమతులు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పోటీ విధానాల గురించి పోలీసులకు వివరించి పోటీలో పాల్గొనే వారికి పోటీలు చూడడానికి విచ్చేసిన ప్రజలకు కల్పించాల్సిన భద్రత నియమాలను సూచనలను వారిద్ద తీసుకోవాల్సిన నిర్వాహకులు ఏమాత్రం ముందస్తు అనుమతులకు కోరకపోవడం కనీసం పోలీసుల దృష్టికి కూడా తీసుకువెళ్లకపోవడం గమనార్హం. ఇంత పెద్ద పోటీలు నిర్వహిస్తూ పైగా పెద్ద పెద్ద నాయకులను ఆహ్వానిస్తూ ఇంత నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరించడంపై పలువురు విమర్శలు చేస్తున్నారు. విశాలమైన ప్రదేశంలో నిర్వహించవలసిన ఇలాంటి పోటీలను ఇంత చిన్న స్టేడియంలో నిర్వహించడం, ఎమ్మెల్యే, నాయకులు రాకముందేపోటీలను ప్రారంభించడం, పోటీలు ప్రారంభించిన మొదటి రౌండు నుంచే ప్రమాదాలు జరుగుతున్న వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా పోటీలు కొనసాగించడం నిర్వాహకుల అహంకారం ప్రదర్శితమవుతుంది. పోటీలను ప్రారంభించినప్పటి నుంచి ప్రజల భద్రతా విషయాలను పక్కనపెట్టి పోటీలు నిర్వహి స్తున్న ద్వితీయ శ్రేణి నాయకులు వారి గురించి డబ్బాలు కొట్టుకోవడం పైన దృష్టి పెట్టారు. వీరు చేసిన ఈ నిర్లక్ష్యపు వ్యవ హారం వల్ల ఒక నిండు ప్రాణం బలయ్యే ప్రమాదం ఏర్పడింది నిజానికి ఈ ప్రమా దంలో చాలామంది తృటిలో తప్పించుకు న్నారని చెప్పవచ్చు పోటీలు నిర్వహిస్తున్న స్థలం చిన్నది కావడంతో ఎడ్లు అదుపుతప్పి ప్రజలపైకి దూసుకొచ్చాయి. ప్రజలు ఒక్కసారిగా పరుగులు తీయడంతో ప్రమా దంలో ఒకరికి మాత్రమే గాయాలయ్యా యి. ప్రజలు ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా కనీసం 20, 30 మంది ఈ ప్రమాద బారిన పడి ఉండేవారు. ఇలాంటి పోటీలు నిర్వహించే ప్రకాశం, కృష్ణ, గోదావరి జిల్లాలలో ఎంతటి విశాలమైన స్థలాలలో నిర్వహిస్తారో భద్రతా విషయాల్లో ఎలాంటి నియమాలు పాటిస్తారో తెలుసుకుని ఉండవలసింది. ఇరుకు స్థలంలో అందునా ప్రహరీగోడ నిర్మించి ఉన్న స్థలంలో ఇలాంటి పోటీలు నిర్వహించడం ఎంతటి ప్రమాదాలకు దారితీస్తుందో ఆలోచించలేకపోవడం వీరి మూర్కత్వ ధోరణికి నిదర్శనం. ఈ ఘటనపై నాయుడుపేట వలాయాధికారిని వివరణ కోరగా ఈ పోటీలకు సంబంధించి మా వద్ద ఎలాంటి అనుమతులు తీసుకోలేదని మేము మంత్రి, ఎమ్మెల్యే పర్యటన భద్రతలు చూసుకుంటున్నామని తెలియజేశారు. ఇంత పెద్ద పోటీలను నిర్వహిస్తూ ప్రజల ప్రాణా లతో ఆటలాడే నిర్లక్ష్యపు వ్యహారాలకు పాల్పడ్డ ఆకుల కుభేరమణి ఇలాంటి వ్యవహారాలకు అతని సహకరించిన మరి కొంతమంది ద్వితీయ శ్రేణి నాయకుల పై పోలీసులు టిడిపి నాయకులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాలి. పదవుల కోసం సొంత ప్రయోజనాల కోసం ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ లోకి చేరి పెత్తనాలు చేస్తూ పార్టీ ప్రతిష్టకు ప్రజల ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే లా నడుచుకుంటున్న వాళ్లని పార్టీకి దూరంగా ఉంచాల్సిన అవసరం నాయకులకు ఎంతైనా ఉంది. తొలిసారిగా ఎమ్మెల్యే అయిన నెలవల విజయశ్రీ ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి చురుగ్గా పనిచేస్తూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విజన్‌ను ప్రజల క్షేమం కోసం అయన ప్రవేశపెడుతున్న పథకాలను తండ్రి మాజీ ఎంపీ నెలవల.సుబ్రమణ్యం సూచనలతో ప్రజల్లోకి తీసుకెళ్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ ప్రజలకు ఎంతో దగ్గరైనా ఆమెకు ఇలాంటి వారి చర్యల వల్ల ఆమె ప్రతిష్టకు భంగం కలిగే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు ప్రజలు అంటున్నారు. ఈ దుర్ఘటనకు కారణమైన వారినిపై కఠిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రజల పక్షాన నిలిచే ఏకైక పత్రిక నేటి దినపత్రిక సూర్య

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** పేద ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సూర్యదినపత్రిక పనిచేయాలని సమాజంలోని అక్రమాలపై అక్షరాలను సంధిస్తూ విజయాల వెలుగు అందిస్తున్న నేటిదినపత్రిక సూర్య పేపర్ మరింత దూసుకపోవాలని తహసీల్దార్



శైలకుమారి, ఎస్సై అజయ్ కుమార్ అన్నారు. గురువారం దొరవారి సత్రంలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం వద్ద ఆవిష్కరించారు.

## జాతీయ కుష్టు నిర్మూలణ ఇంటింటి సర్వే పక్కాగా నిర్వహించండి : కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఈ నెల 20 వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జాతీయ కుష్టు నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహణను పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా సచివాలయం లోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు సంబందించి జాతీయ కుష్టు నిర్మూలనా కార్యక్రమ ఇంటింటి సర్వే లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ గోడపత్రికలను బ్యానర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించే కార్యక్రమంలో భాగంగా ప్రారంభ దశలోనే దీనిని గుర్తించి సరైన వైద్య చికిత్స అందించడం ద్వారా కుష్టు వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉంటుందని అందుకు అనుగుణంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పనిచేయాలన్నారు. ఇందుకు ప్రభుత్వం చేపట్టిన జాతీయ కుష్టు నిర్మూలనా కార్యక్రమ ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఈ నెల 20 వ తేదీ నుంచి ఫిబ్రవరి 2 వ తారీఖు వరకు పకడ్బందీగా క్షేత్ర స్థాయిలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ వ్యాధికి సంబంధించిన లక్షణాలు, చికిత్స, నివారణ చర్యలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. స్వయం సహాయక సంఘ మహిళలకు అవగాహన కల్పించాలని, ప్రతి పాఠశాలలో ప్రతి విద్యార్థిని తనిఖీ చేసి ఈ వ్యాధికి సంబందించిన లక్షణాలను ఉంటే గుర్తించాలన్నారు. ఈ వ్యాధిని ముందుగా గుర్తించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చునని, ఈ



వ్యాధిని ఎం డి టి చికిత్సతో పూర్తిగా నయం చేయవచ్చునని సూచించారు. జిల్లాలోని ప్రతి ఇంటిని సర్వే చేసి వ్యాధి ఉన్నవారిని గుర్తించాలన్నారు. సర్వే నిమిత్తం క్షేత్ర స్థాయిలో ఆశా, ఏఎన్ఎంలు వైద్య సిబ్బందికి ఇంటి వద్దకు వచ్చిన సమయంలో ప్రజలు పూర్తిగా సహకరించాలని, తద్వారా జిల్లాలో కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు అవకాశాలు కలవన్నారు.

**వ్యాధి లక్షణాలు :** ప్రజల ఒంటిపై స్పర్శలేని మచ్చలు, గోధుమ రంగు మచ్చలు, నరాలు, బుడిపేలు, చర్మం మందంగా కానీ మెరిసినట్లుగా కానీ ఉన్నచో, కనుబొమ్మ వెంట్రుకలు రాలిపోవుట కానీ, కనురెప్పలు మూతపడకపోవడం, ముక్కు నుంచి రక్తం కారటం, ముక్కుదిబ్బడ, అరికాలు అరచేతులను తిమర్లుగా ఉండటం, చల్లని వేడి వస్తువులను గుర్తించలేకపోవడం, చెప్పులు జారిపోవడం లాంటి సూచనలు ఎవరికైనా ఉంటే సర్వే వారికి తెలియజేసి లేప్రసి గుర్తించిన వెంటనే తగిన చికిత్స తీసుకొన్నచో పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ఈ గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి, ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటప్రసాద్, డాక్టర్ హనుమంతరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## నేటి నుండి రెండు రోజుల పాటు కానిస్టేబుళ్ళ ఎంపిక ప్రక్రియలో అభ్యర్థులకు దేహ దారుఢ్య సామర్థ్య పరీక్షలు

**- జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు**



చిత్తూరుక్రైమ్ మేజర్‌న్యూస్: స్టైపండరీ కేడెట్ ట్రైనీ పోలీసు కానిస్టేబుళ్ల దేహ దారుఢ్య సామర్థ్య పరీక్షలు చిత్తూరు ఉమ్మడి జిల్లా లైన చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య పోలీసు ట్రైనింగ్ సెంటర్ మైదానంలో రేపటి నుండి రెండు రోజుల పాటు అనగా 17 18వ తేదీలలో జరగనున్నాయి.అప్పీల్ చేయదలచిన అభ్యర్థులు ఈ నెల 20వ తేదీన జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్ మైదానంలో హాజరవ్వాలని చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు తెలిపారు.భర్తీ ప్రక్రియ పారదర్శకము గాను పూర్తిగా అభ్యర్థుల ప్రతిభ పాటవాల ఆధారంగానే జరుగుతుందని, కావున అభ్యర్థులు వారి తల్లితండ్రులు దళారులను మధ్యవర్తులను నమ్మకుండా, మోసపోకుండా ఉండవలెనని, ఎవరైనా మేము భర్తీకి సహకరిస్తాము అని నమ్మబలికిన డయల్ 112 కు గాని చిత్తూరు పోలీసు వాట్సాప్ నెం. 9440900005 కు గాని ఫోన్ చేసి ఫిర్యాదు చేయవలెనని తెలిపారు.



## ఆలత్తూరులో కొండ చుట్టూ వేడుకలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం ఆలత్తూరు పంచాయతీలో వెలసిన గ్రామ దేవత ముత్యాలమ్మ, మండపంలోనికి వినాయకుని పూజలు నిర్వహించి పెద్ద ఎత్తున స్వామి అమ్మవార్లకు పొంగళ్ళు పెట్టి నైవేద్య సమర్పించారు. ఈ కొండ చుట్టూ తిలకించడానికి వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఎస్సై బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** నగరంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పుత్తూరు మండలం ఉత్తరపు కండ్రిగ గ్రామం నుండి రిత్విక్ రాజు జన్మదిన సందర్భంగా తండ్రి.చిన్న రాజు తల్లి వినిత కుటుంబ సమేతంగా రాస్ వృధాశ్రమం నందు అన్నదానం పండ్లు స్వీట్లు కేకు, ఏర్పాటు చేయడం జరిగింది.

## వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**- చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరము నందు కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో మెడికల్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో పిల్లలకు వేసే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పకడ్బందీ గా నిర్వహించాలని, ఇంకా టీకాలు వేసుకోని పిల్లల జాబితాను డాక్టర్లు సిద్ధం చేయాలని,ఏఎన్ఎం లు నిర్వహించే రిజిస్టర్ లను తనిఖీ చేసి ర్యాండమ్ గా పిల్లల తల్లిదండ్రులతో వ్యాక్సినేషన్ విషయమై మాట్లాడి నిర్ధారించు కోవాలన్నారు.వ్యాక్సినేషన్ చేయాల్సిన పిల్లలందరికి తప్పనిసరిగా టీకాలు వేసేలా మెడికల్ ఆఫీసర్లు పర్యవేక్షణ ఉండాలన్నారు. గర్భిణీ స్త్రీలలో రక్త హీనత ఉన్న మహిళలను గుర్తించి దీని నివారణకు తగిన విధంగా వారు తీసుకోవాల్సిన పోషకాహారం మరియు వైద్య సలహాలను, సేవలను అందివ్వాలన్నారు. బరువు తక్కువ గల పిల్లలు,ఎదుగు దల లేని పిల్లల జాబితాను సిద్ధం చేసి ఐ సి డి ఎస్ శాఖతో సమన్వయం చేసుకొని ఈ పిల్లలకు అందించాల్సిన వైద్య సేవలను సకాలంలో అందించి పోషకాహార ప్రాదాన్యతను వారి తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ప్రతి పి హెచ్ సి నందు క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి వైద్య సేవలు అందేలా ఏ ఎన్ ఎంలు, ఆశాలు వీరి ఆరోగ్య స్థితి గతులను ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్ సి డి-సి డి స్క్రీనింగ్ సర్వే పగడ్బందీగా నిర్వహించాలని, ఈ సర్వే ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. జననీ సురక్షా యోజన, ప్రధానమంత్రి మాతృత్వ వందన లలో పెండింగ్ కేసుల జాబితాలను సిద్ధం చేయాలని, ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి,ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్, డిఐఓ డాక్టర్ హనుమంతరావు, హాస్పిటల్స్ సూపరిండెంట్లు, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## చంద్రగిరి కొండ చుట్టు ఉత్సవంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

**రామచంద్రపురం మేజర్‌న్యూస్ :** చంద్రగిరి శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి సంక్రాంతి ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన కొండ చుట్టు మహోత్సవం గురువారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. కొండ చుట్టు



ఉత్సవాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. చంద్రగిరిలోని ద్రౌపతీ సమేత ధర్మరాజులు, మిట్ట మీద గంగమ్మ, అంకాలమ్మ, వేశాలమ్మ, నడివీధి గంగమ్మలతో పాటు గ్రామ దేవతలు అంతా కలసి ఊరేగింపుగా బయలుదేరే కొండ చుట్టుకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరయ్యారు. చంద్రగిరి పట్టణంలోని ధర్మరాజుల గుడి వద్దకు చేరుకున్న హర్షిత్ రెడ్డికి గ్రామ పెద్దలు సాదర స్వాగతం పలికి స్వామి, అమ్మవార్ల దర్శనంను దగ్గరుండి చేయించారు. అనంతరం ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం ఊరేగింపుకు సిద్ధంగా వున్న దేవతల రూపాలను తిలకించిన హర్షిత్ రెడ్డి ఆయా వాహనాల వద్దనున్న పూజారిలు హారతులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.